WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, డిసెంబర్ 28, 2024 | సంపుటి - 21 | సంచిక 101 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

### నివాళ్లర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, అమిత్‌షా

- సోనియా, రాహుల్, ఖర్గే, సీఎం రేవంత్ శ్రద్ధాంజలి
- వారంపాటు దేశంలో సంతాప దినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం
- నేడు ఎఐసిసి కార్యాలయానికి పార్థివదేహం

**న్యూఢిల్లీ,డిసెంబర్27(నినాదం):**

భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్ర మోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది.

2

## ప్రపంచీకరణతో భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన మన్మోహన్

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్: నినాదం:**



ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దని రాష్ట్రమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆర్థికమంత్రిగా, ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదని, ప్రధాని పి.వి సారథ్యంలో ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని ఆయన కొనియాడారు. ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనదని, ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయన్నారు. సహనశీలిగా, వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించేవాడని, డా. మన్మోహన్ సింగ్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిపోతారని, దేశం ఒక గొప్ప ఆర్థిక నిపుణుడిని కోల్పోయిందని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చారు.

## మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు



- సమాచారహక్కు చట్టం.. ఉపాధి హామీ
- విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం
- మౌనమే మన్మోహన్ సమాధానం
- విమర్శలకు.. పనితనంతో జవాబు
- చరిత్రే తనను గుర్తిస్తుందని ఆనాడే వెల్లడి
- మన్మోహన్‌తో విడదీయరాని బంధం...

ఇరుదేశాల బంధం బలోపేతం

అగ్రరాజ్యం అమెరికా నివాళి

**ప్రముఖ ఆర్థికవేత్త**

మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు.2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. రాజకీయాల మకిలి అంటని మహానేత మన్మోహన్ సింగ్. అందుకే యూపిఏ హయాంలో పదేళ్లు ప్రధానిగా ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా భరించారు. మౌనముని అంటూ అంతా హేళన చేసినా పల్లెత్తు మాట కూడా మాట్లాడే వారు కాదు. తన పని చేసుకుంటూ ముందుకు వెళ్లడం మాత్రమే ఆయనకు అలవాటు.

**ఓరకంగా చెప్పాంటే ..**

పివి సాన్నిహిత్యంతో ఆయన కూడా తక్కువ మాట్లాడడం..ఎక్కువ పనిచేయడం అన్నది అలవాటు చేసుకున్నారేమో. యూఎస్ భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండి పోతారు.

4లో..

## 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

- ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో..
- హైకోర్టులో విచారణ.. 31కి వాయిదా



**హైదరాబాద్, నినాదం:**

ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడిరది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది.


2

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

### సోమవారానికి వాయిదా వేసిన కోర్టు

వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

2





## ఏకలవ్యపై ఎందుకింత కక్ష

- పనులు సజావుగా సాగకుండా అడ్డు పుల్లలు
- ఇప్పటికే నిర్మాణాలు తీవ్ర జాప్యం
- కూలిపోతాయనే ప్రచారంపై విద్యార్థుల్లో భయాందోళనలు

### అడుగడుగునా ఆటంకాలు.. బెదిరింపులు

" ఏకలవ్య.. ఇది ఏజెన్సీవాసుల కల. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే మహోన్నతమైన విద్యాలయం. అందుకే ఏకలవ్యని ఏజెన్సీ వాసులు అదృష్టంగా భావిస్తున్నారు. చర్లకి మంజూరైన ఏకలవ్య పాఠశాలకు భవనాలు లేనికారణంగా ప్రస్తుతం తరగతులు భద్రాచలంలో నడుస్తున్నాయి. చర్లలో ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణం కొనసాగుతోంది. అయితే వాటికి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి ఈ నేపథ్యంలో చర్లలో నిర్మితమౌతున్న ఏకలవ్య పాఠశాల భవనాలు ఎన్నడు పూర్తి అవుతాయో అని విద్యార్థులు ఎదురు చూపులు చూస్తున్నారు "

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**

చర్లకి ఏకలవ్య పాఠశాల మంజూరైందని ఆనందించాలో లేక ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణానికి అడుగడుగునా కొన్ని దుష్టశక్తులు అడ్డుపడుతున్నాయని బాధపడాలో తెలియని అయోమయ పరిస్థితి. అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లుగా ఏకలవ్య నిర్మాణాలకు చేయూతనందించే కొందరు వ్యక్తులపై కోపాన్ని మరికొందరు ఏకలవ్య పాఠశాల నిర్మాణాలపై చూపుతుండడం పట్ల సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమౌతోంది.

2లో..

## పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### బ్రిడ్జిపై నుంచి పడ్డ బస్సు: 8మంది మృతి

**చండీగఢ్, నినాదం:**

పంజాబ్‌లో ఓ బస్సు బ్రిడ్జిపై నుండి పడిపోయింది. ఈ ప్రమాదంలో 8మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. పంజాబ్‌లోని భటిండాలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. బస్సు తల్వాండి సాబో నుండి భటిండాకు బయలుదేరింది. భారీ వర్షం కారణంగా ప్రమాదవశాత్తు బస్సు బ్రిడ్జిపై నుండి కాల్వలోకి పడిపోయింది. ఆ సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించినట్లు సీనియర్ పోలీసులు తెలిపారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు
- రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సర్పంచ్‌లు

**హైదరాబాద్,డిసెంబర్ 27(నినాదం):**

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లంతా మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లంగర్ హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వినతిపత్రం సమర్పించింది.

▸▸తరువాయి 2లో

## టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

### జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ

2లో..

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్– 1 మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు

## ముంబై ఉగ్రదాడి కుట్రదారు హఫీజ్ మృతి

**లాహోర్, నినాదం:**

ముంబై ఉగ్రదాడి కుట్రదారు, లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) డిప్యూటీ చీఫ్ హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ శుక్రవారం పాకిస్థాన్‌లో గుండెపోటుతో మరణించారు. గత కొద్ది రోజులుగా లాహోర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ.. శుక్రవారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారని జమాత్–ఉద్–దవా అధికారి ధృవీకరించారు. కాగా, 2019 మేలో మక్కీని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. 2020లో పాకిస్తానీ ఉగ్రవాద నిరోధక కోర్టు టెర్రర్ ఫైనాన్సింగ్ కేసుల్లో అతనిని దోషిగా నిర్ధారించడంతో అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది.

2లో..

## తగ్గేదే లే

- గోదావరి సాక్షిగా టేకు అక్రమ రవాణా
- అధికారులు కళ్లు కప్పి కలప మాయం
- పుష్ప-2 సినిమాని నిజం చేసిన స్మగ్లర్లు



పుష్ప టు సినిమాలో అక్రమ కలప స్మగ్లింగ్ చేసిన సినిమా కథను నిజం చేసిన సంఘటన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో పినపాక మండలం గోదావరి నది పరివాహక ప్రాంతం చింతల బయ్యారం గ్రామంలో చోటుచేసుకుంది. పినపాక మండలం భూపతిరావుపేట రాయి గూడెం కొండాయిగూడెం తదితర ప్రాంతాల నుంచి గోదావరి సాక్షిగా కలప అక్రమ రవాణా జరుగుతూ ఉంది. గోదావరి అవతల భాగంలో ఉన్న చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి టేకు కలపను స్మగ్లర్లు రాత్రి వేళల్లో గోదావరి నదిని దాటిస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నట్లుగా వినికిడి.

- మణుగూరు, నినాదం:

వివరాలు 6లో..

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

### తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం



- రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన
- మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు
- ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం
- కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం

**హైదరాబాద్, నినాదం:**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు.

▸▸తరువాయి 2లో



## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

**హైదరాబాద్, నినాదం:**

నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడిరది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరపున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

## 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడిరచింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచ్‌ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండిరగ్ బిల్లులు ఇవ్వకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెండిరగ్ బిల్లులను చెల్లించకపోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కొందరి సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇక మాజీ సర్పంచ్‌లను మభ్యపెట్టకుండా.. వీలైనంత త్వరగా పెండిరగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, గణేష్, నవీన్ కుమార్, పల్లె వెంకటేశం, సంఘం రాష్ట్ర నాయకులు ప్రణీత్ చంద్, బాషబోయిన ఉప్పలయ్య, లాగ్గాని రమేశ్, పూర్ణ చందర్ గౌడ్ రాష్ట్ర కమిటి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ –2 పరీక్షలు జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్ –1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీని తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## ముంబై ఉగ్రదాడి కుట్రదారు మృతి

అలాగే, 26/11 ముంబై టెర్రర్ దాడులకు ఆర్థిక సహాయం అందించడంలో హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ కీలక పాత్ర పోషించారు. దీంతో 2023లో మక్కీని ప్రపంచ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించింది. దీంతో అతడి ఆస్తులను జప్తు చేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. జూడి కార్యకలాపాల ముసుగులో మిలిటెంట్ కార్యకలాపాలకు నిధుల సమీకరణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు రావడంతోనే ఈ చర్యలు తీసుకుంది.

## మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరపున, దేశ ప్రజల తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడిరచింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని



ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడిరచాయి.

**మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి**

మన్మోహన్ పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖర్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి.. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడిరచాయి.



## సీఎం, మంత్రుల శ్రద్ధాంజలి

**న్యూఢిల్లీ, నినాదం:**

మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడిరచారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

## నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్



**దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారు**
**మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం**
**సీడబ్ల్యూసీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం**

న్యూఢిల్లీ :

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఆయన నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారని గుర్తు చేసుకున్నారు.ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సభ్యులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు. శనివారం జరిగే మన్మోహన్‌సింగ్ అంతిమసంస్కారాల నిర్వహణపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, తదితర నేతలంతా పాల్గొన్నారు. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగంలో మన్మోహన్ ఒక మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన కృషి దేశాన్ని మార్చివేసిందని తెలిపింది. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తుచేసుకున్నారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక సరళీకరణకు రూపశిల్పి అని కొనియాడారు. అసమానమైన దూరదృష్టితో వరుస సంస్కరణలను ప్రారంభించారన్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు కూడా తలుపులు తెరిచాయని స్మరణచేసుకున్నారు. నియంత్రణ సడలింపు, ప్రైవేటీకరణ మరియు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి విధానాల ద్వారా భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధికి పునాది వేశారని నేతలు నెమరువేసుకున్నారు.

ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించిందని కొనియాడారు. ఇది ఆయన ప్రతిభ, దార్శనికతకు నిదర్శనం అని సీడబ్ల్యూసీ పేర్కొంది. నిజమైన రాజనీతిజ్ఞుడు

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరపున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

## 'ఏకలవ్య'పై ఎందుకింత కక్ష



**మొదటిపేజీ తరువాయి**

ఈ తీరు ఎంత మాత్రం క్షమించరానిదని విద్యాభిలాషులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తుల మీద కోపం అభివృద్ధి పనులకు ముడి పెట్టడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏజెన్సీకి ఏకలవ్య మంజూరు కావడమే అత్యంత అదృష్టమని, అలా మంజూరైన పాఠశాలను భావితరాలు ఉపయోగించుకునేలా అన్నివర్గాల ప్రజలు తోడ్పాటు అందించడం ఎంతో అవసరం అనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. అలా ఆలోచించకుండా కొందరు పనిగట్టుకొని ఏకలవ్య పనులకు అడ్డుపడటమే కాకుండా భవనాలు కూలిపోతాయి అనే ప్రచారం చేయడం సరైంది కాదనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. వ్యక్తుల నడుమ ఎన్ని గొడవలు ఉంటే మాత్రం పగతో ఇలా అభివృద్ధికి అడ్డుపడటం ఇదేమి సంస్కృతి అని పలువురు చర్చించుకుంటున్నారు. ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణాల్లో లోపాలున్నా లేదా ఇతర సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సరి చేయాల్సిందే. అందులో ఎలాంటి రాజీలేదు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణం పకడ్బందీగా జరగాలనేది అందరి అభిలాష.యావత్ జర్నలిస్టు సమాజం కూడా దానిని స్వాగతిస్తోంది. అయితే కొందరు వ్యక్తులపై కోపాన్ని వ్యవస్థపై చూపిస్తూ తామే ఇంజనీర్లం అన్నట్లుగా ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణం నాసిరకంగా జరగడం వలన అవి కూలిపోయే ప్రమాదం ఉందనే ప్రచారం విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళనలకు గురిచేస్తోంది. సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టిన ఇలాంటి పోస్టుల పట్ల ఏకలవ్య పాఠశాల విద్యార్థులు భయపడే పరిస్థితి నెలకొంది. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు, ఏజెన్సీ విద్యాభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోరే సీనియర్ సిటిజన్లు పలువురు సోషల్ మీడియాలో వచ్చిన ప్రచారంపై సీనియర్ పాత్రికేయులకు ఫోన్లు చేసి మరీ ఇది నిజమేనా అంటూ ఆరా తీయడం గమనార్హం.

**ఇప్పటికే నిర్మాణాలు తీవ్ర జాప్యం**

ఆగస్టు నాటికి పూర్తి కావాల్సిన చర్ల ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణ పనులు గడువు ముగిసినా ఇంకా పూర్తి కాలేదు. ఎప్పటికీ పూర్తవుతాయో తెలియని అయోమయ పరిస్థితి ఫేస్ వన్ క్రింద రూ 21.23 కోట్లతో, ఫేస్ టూ క్రింద రూ 13.57 కోట్లతో ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మొదట పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్మాణాలు పూర్తి చేయలేక చేతులెత్తేయడంతో రెండవ కాంట్రాక్టర్ రీ టెండర్ ద్వారా ఆ పనిని దక్కించుకొని భవనాలు కడుతున్నారు. అయితే భవనాల నిర్మాణ పనులు జాప్యం కావడానికి ప్రధాన కారణం ఇసుక కొరతగా తెలుస్తోంది. అధిక వర్షాలు కూడా పనులకు కొంత ఆటంకం కలిగించినట్లుగా తెలుస్తోంది. ఇసుక తోలకాలకు అనుమతులు లేవంటూ పగబట్టినట్లుగా కొందరు రెవిన్యూ అధికారులకు ఫోన్లు చేసి పదేపదే ఇసుక ట్రాక్టర్లు ఆపించడం పరిపాటిగా మారిందనే ఆరోపణలు కాంట్రాక్టర్ వైపు సిబ్బంది నుంచి వినిపిస్తున్నాయి. అడుగడుగునా ఇలాంటి ఆటంకాలు, బెదిరింపుల మూలంగా పనులు సజావుగా సాగడం లేదని చెప్పడం గమనార్హం. అనవసర ఫిర్యాదుల మూలంగానే భవన నిర్మాణ పనులకు గ్రహణం పట్టినట్లుగా తెలుస్తోంది. పనులకు ఆటంకాల మూలంగా గడువు ప్రకారం నిర్మాణాలు పూర్తిచేయలేక ఫైన్ కట్టి నిర్మాణాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

**వచ్చే ఏడాదైనా చర్లలో క్లాసులు జరిగేనా..?**

గడువు ముగిసిన నేపథ్యంలో చర్ల ఏకలవ్య కాంట్రాక్టర్ ఆటంకాలను అధిగమించి కనీసం మార్చి నాటికైనా పనులు పూర్తి చేసి భవనాలు అప్పగిస్తారా అనేది చర్చనీయాంశమైంది. ఆటంకాల విషయంలో స్థానిక అధికారులు దృష్టి పెట్టాలనేది మండల ప్రజల కోరిక. చర్లలో భవనాలులేని కారణంగా ఏకలవ్య తరగతులు ప్రస్తుతం భద్రాచలంలో జరుగుతున్నాయి. ఫలితంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. భవనాల నిర్మాణం పూర్తి చేసుకొని కనీసం వచ్చే విద్యాసంవత్సరం నుంచి అయినా చర్లలో తరగతులు జరిగే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, విద్యాభిమానులు కోరుతున్నారు.

# మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు



మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు
సమాచారహక్కు చట్టం...ఉపాధి హామీ
విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం

**న్యూఢిల్లీ, నినాదం:**
మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు.2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడిరది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.



## పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !

సంపాదకీయం

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడిరది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగలుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించగలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చన వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జిఎస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. దోయల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి- మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.

# మౌనమే మన్మోహన్ సమాధానం

### విమర్శలకు..పనితనంతో జవాబు
### చరిత్రే తనను గుర్తిస్తుందని ఆనాడే వెల్లడి

**రాజకీయాల మకిలి అంటని మహానేత మన్మోహన్ సింగ్. అందుకే యూపిఎ హయాంలో పదేళ్లు ప్రధానిగా ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా భరించారు. మౌనముని అంటూ అంతా హేళన చేసినా పల్లెత్తు మాట కూడా మాట్లాడే వారు కాదు. తన పని చేసుకుంటూ ముందుకు వెళ్లడం మాత్రమే ఆయనకు అలవాటు. ఓరకంగా చెప్పాంటే పివి సాన్నిహిత్యంతో ఆయన కూడా తక్కువ మాట్లాడడం..ఎక్కువ పని చేయడం అన్నది అలవాటు చేసుకున్నారేమో.**

అయితే పదవిలో ఉన్నంతకాలం ఆ విమర్శలపై మౌనంగానే ఉన్న ఆయన ఒక పుస్తకం రూపంలో వాటికి కౌంటర్ ఇచ్చారు. 2018లో 'ఛేంజింగ్ ఇండియా'పుస్తకాన్ని విడుదల చేశారు. ఆర్థికవేత్త స్థాయి నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన తన ప్రయాణాన్ని ఆ పుస్తకంలో వివరించారు. దాని విడుదల సందర్భంగా మన్మోహన్ సింగ్ మాట్లాడారు. 'నేనో మౌన ప్రధానినంటూ ప్రజలు కొందరు నన్ను పిలుస్తుండేవారు. ఈ పుస్తకం వారికి సమాధానం ఇస్తుంది. మీడియా ముందు మాట్లాడటానికి భయపడే ప్రధానిని కాను. నేను తరచూ ప్రెస్‌తో మాట్లాడుతుంటాను. విదేశీ పర్యటనను పూర్తి చేసుకొని తిరిగొచ్చేప్పుడల్లా మీడియా సమావేశంలో పాల్గొనేవాడిని. వాటన్నింటి గురించి పుస్తకంలో వివరించాను' అని ఆ సందర్భంలో విమర్శకులకు తనదైన రీతిలో బదులిచ్చారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం నిన్న రాత్రి మరణించారు. న్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన ఆర్థికవేత్త, సంస్కరణలవాది మన్మోహన్‌సింగ్ మృతి దేశంలో విషాదం నింపింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఆయన మరణవార్త తెలిసిన వెంటనే అందరూ టీవీలకు అతుక్కుపోయారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చెక్కిన శిల్పమే మన్మోహన్ సింగ్. 1991 నుంచి 1996 వరకు దేశ ప్రధానిగా పీవీ పనిచేసిన పుడు ఆర్‌బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్‌సింగ్ ప్రతిభను గుర్తించి ఆర్థికశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటారు. అలా మన పీవీకి గురువుకు తగ్గ శిష్యుడిగా మన్మోహన్‌సింగ్ పేరు తెచ్చుకున్నారు. మాటలు లేవు.. మాట్లాడేది లేదు.. చేయాల్సిన పనులు చేసుకుంటూ వెళ్లే మౌనమునులుగా వీరు దేశ సేవలో తరించారు. జీవితాంతం వివాద రహితుడిగా మన్మోహన్ మౌనంగానే సమాధానం ఇచ్చేవారు. తనపై విమర్శలను పెద్దగా పట్టించుకోకుండా తనపని తనంతో జవాబు ఇచ్చేవారు.అందరికంటే ఈ చరిత్రే నాపై దయ చూపుతుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదేళ్లక్రితం అన్న మాటలివి. ఇప్పుడు అవి నిజమని నిరూపించి వెళ్లిపోయారని అన్నారు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్. మన్మోహన్ సింగ్ మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రధానిగా చివరి మీడియా సమావేశంలో ఆయన అన్న మాటలను గుర్తుచేసుకున్నారు. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా' అని 2014లో మన్మోహన్ సింగ్ అన్నారు. సరిగ్గా పదేళ్ల తర్వాత ఆ మాటలు నిజమని ఇప్పటికే నిరూపించారని శశిథరూర్ రాసుకొచ్చారు. 2014 జనవరి 3న నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ మీడియా విలేకరి ఒకరు ఆయనను ఓ ప్రశ్న అడిగారు. 'కొన్ని సందర్భాల్లో మీరు పని చేయడానికి నిరాకరించారని, మీ మంత్రులను నియంత్రించుకోలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీ స్పందన ఏంటని మన్మోహన్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా. క్యాబినెట్ వ్యవస్థలో జరిగే అన్ని విషయాలను నేను బయటపెట్టలేను. సంకీర్ణ పాలనలో నెలకొనే పరిస్థితులు, ఇబ్బందులను దాటుకొని నేను చేయగలిగినంత ఉత్తమంగా పనిచేశానని బదులిచ్చారు. అయితే మన్మోహన్‌ను పదేపదే విమర్శించిన మోడీ మాత్రం.. ఇప్పుడు ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా ఉండడం గమనించవచ్చు.



### మన్మోహన్‌తో విడదీయరాని బంధం
### ఇరుదేశాల బంధం బలోపేతం
### అగ్రరాజ్యం అమెరికా నివాళి

ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడిరది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్--భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్-ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

# ఆర్థిక విధానాలపై మన్మోహన్‌ది చెరగని ముద్ర

### బలమైన దేశంగా నిలబడేలా చర్యలు

న్యూఢిల్లీ :
భారత ఆర్థిక విధానాలపై మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలతో ఆధునిక ప్రపంచంలో భారత్‌ను ఒక బలమైన ఆర్థిక శక్తిగా నిలబడేలా చేశారు. సమయం వచ్చినప్పుడు ఏ శక్తీ ఆపలేదు. ప్రపచంలో భారత్ కీలక ఆర్థిక శక్తిగా అవతరించడం అన్నది అలాంటి ఆలోచనే అని నేనీ సభకు చెప్పాలనుకుంటున్నా అంటూ 1991లో కేంద్ర ఆర్థిక మంత్రిగా తొలి బడ్జెట్ ప్రసంగంలో ఆయన చేసిన వ్యాఖ్యలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఆర్థిక వ్యవస్థను సరళీకరించి భారతదేశం ప్రపంచంలోనే ఆర్థిక సూపర్ పవర్‌గా మారడానికి మార్గం సుగమం చేసిన మన్మోహన్ సింగ్ మన పీవీ నరసింహా రావు చెక్కిన శిల్పమే. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా మన్మోహన్ తనదైన ముద్ర వేశారు. ఆర్థిక రంగంలో ఆయన అనుభవం, జ్ఞానంతో ఎన్నో గొప్ప అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. 1991లో దేశం కఠినమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్ సింగ్‌కు అనూహ్యంగా తన క్యాబినెట్‌లో చోటు కల్పించి ఆర్థిక మంత్రిని చేశారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేసే కీలక బాధ్యతను అప్పగించారు. ఈ సమయంలోనే దేశంలో ఆర్థిక సంస్కరణలకు, సరళతర విధానాలకు మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణలు చెబుతుంటారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు మన్మోహన్ సింగ్. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు మన్మోహన్ సింగ్. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడిరది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.



### ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు
# మంచిరోజులు
### టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి

గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచి రోజులు వచ్చాయని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుడిని గుడిలో లింగాన్ని సైతం మింగేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు తిరుమల స్వామివారి దేవస్థానంలో పరకామణి చోరీ సంఘటన నిదర్శనమని భాను ప్రకాశ్ ఆరోపించారు. భక్తులు సమర్పించే కానుకలను పరకామణి నుంచి దొంగిలించిన వ్యక్తితో లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు టీటీడీకి చెందిన వందల కోట్ల రూపాయలతో జేబులు నింపుకున్నారని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమలలో దోపిడీపై విచారణ కోసం ఏపీ డీజీపీని కలవబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.

# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

◆ కూటమి ప్రభుత్వం హామీని మరచిందని విమర్శలు ◆ సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌లపై రోజా రుసరుస

**అమరావతి:** విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా నిం సన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు.. ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళనకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు. విద్యుతు ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది. ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభం లోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు.. ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు.. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని అంటూ నిలదీశారు.. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచం.. వీలైతే తగ్గిస్తాం.. అంతేకాదు.. ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామని చంద్రబాబు మాట్లాడారు.. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం.. పెంచితే ఒప్పుకోమన్న పవన్ కల్యాణ్.. ఈ రోజు ఎందుకు ఆపలేకపోతున్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు రోజా.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలు చేశారు.



## ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచిరోజులు

### టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి



**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచి రోజులు వచ్చాయని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుడిని గుడిలో లింగాన్ని సైతం మింగేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు తిరుమల స్వామివారి దేవస్థానంలో పరకామణి చోరీ సంఘటన నిదర్శనమని భాను ప్రకాశ్ ఆరోపించారు. భక్తులు సమర్పించే కానుకలను పరకామణి నుంచి దొంగిలించిన వ్యక్తితోలోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు టీటీడీకి చెందిన వందల కోట్ల రూపాయలతో జేబులు నింపుకున్నారని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమలలో దోపిడీపై విచారణ కోసం ఏపీ డీజీపీని కలవబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం దేవాలయాల వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయాలు, విగ్రహాలపై దాడులు పెరిగాయని ఆయన మండిపడ్డారు. పలు ఆలయాలకు చెందిన రథాలను సైతం కాల్చివేసిన ఘటనలు వెలుగు చూశాయని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని ఆయన చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో టీటీడీ నిధులను దారి మళ్లించే ప్రయత్నం చేశారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఏపీలో ఏ దేవాలయం నుంచి కూడా ఒక్క రూపాయి నిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించకూడదని ఆయన డిమాండ్ చేశారు. మన హిందూ ఆలయాలను మనమే కాపాడుకోవాలని భాను పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి విజయవాడలో జనవరి 5న జరిగే శంఖారావం కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణకు తీర్మానం చేయనున్నట్లు భాను ప్రకాశ్ వెల్లడించారు.

## వైకుంఠ ద్వార దర్శనాలకు మాత్రమే అనుమతి



తిరుమల: జనవరి 10 నుంచి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తులకు టీటీడీ కీలక సూచనలు చేసింది. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని వెల్లడించింది. భక్తులకు కేటాయించిన దర్శన తేదీ రోజున మాత్రమే భక్తులు తిరుమల దర్శనానికి రావాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి కోరారు. ఈ మేరకు అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు చేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలలో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు జారీ చేయనున్న 9 కేంద్రాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీ, పాలు, కాఫీ పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా పది రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు, చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ, ఎన్‌ఆర్ఐ, మొదలైన విశేష దర్శనాలు పది రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గోవింద మాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని, వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా లడ్డూ విక్రయ కేంద్రంలో ప్రతి రోజూ 3.50 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచాలని అన్నారు. చలి తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా విశ్రాంతి గృహాల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు వేల మంది యువ శ్రీవారి సేవకులు, స్కౌట్ అండ్ గైడ్స్ సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోవాలన్నారు.

## విద్యుత్ పెంచిన వారే ధర్నాలు చేయడం సిగ్గుచేటు

### జగన్‌ది పిచ్చి తుగ్లక్ వైఖరి - మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి:**రాష్ట్రంలో కరెంట్ చార్జీల పెంపుపై వైసీపీ చేస్తున్న ధర్నాపై ఏపీ మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ హయాంలో పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ నేతలనే నిరసన చేయడం సిగ్గు చేటు అంటూ విమర్శలు గుప్పించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. తన పాలనలో రాష్ట్ర విద్యుత్ రంగంపై దాదాపు లక్షా 30 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. యూనిట్‌కు ఐదు రూపాయలకు దొరికే విద్యుత్‌కు బదులు 8 నుంచి 14 రూపాయల వరకు కొనుగోలు చేసి ప్రజలపైన జగన్ రెడ్డి మోయలేని భారాన్ని మోపారన్నారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఎలను రద్దు చేసి రాష్ట్రానికి 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశారని విమర్శించారు. 2022 నుంచి 2024 వరకు రెండేళ్ల కాలానికి రూ.17 వేల కోట్ల ట్రూఅప్ ఛార్జీలను పెంచాలని అనాడే జగన్ సర్కార్ ఆమోదించిందన్నారు. ఆ ట్రూ అప్ ఛార్జీలనే రెండేళ్ల పాటు పెంచకుండా ప్రస్తుతం డిసెంబర్ నుంచి అమలు చేయాలంటూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. తాను పెంచాలని సూచించిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా తానే పోరాటం చేయడం పిచ్చి తుగ్లక్ జగన్‌కు మాత్రమే చెల్లిందంటూ మంత్రి సత్యప్రసాద్ విరుచుకుపడ్డారు.

**జగన్ కొత్త డ్రామాలకు తెర: ప్రత్తిపాటి**

పల్నాడు జిల్లా: ప్రజల చేతిలో క్షవరం అయినా జగన్ రెడ్డికి, వైసీపీ నేతలకు తత్వం బోధపడలేదని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా జగన్ రెడ్డి, అతడి టీమ్ పద్ధతి మార్చుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజల మద్ధతు చూసి ఓర్వలేక జగన్ కొత్త డ్రామాలకు తెరలేపారన్నారు. ప్రస్తుతం ప్రజలపై పడిన విద్యుత్ చార్జీల భారం జగన్ అవినీతి , అత్యాశల వల్లే అని వ్యాఖ్యలు చేశారు. తన పాలనలో జగన్ రాష్ట్ర విద్యుత్ రంగానికి చేసిన నష్టం రూ. 1,29,503 కోట్లు అని తెలిపారు. ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజల నడ్డివిరిచి మరీ జగన్ రూ.32,166 కోట్లు. దండుకున్నారన్నారు. తన పాలనలో జగన్ విద్యుత్ సంస్థలపై వేసిన అప్పులే రూ. 50 వేల కోట్లు అని తెలిపారు. అస్తవ్యస్త నిర్ణయాలు, అవినీతి అత్యాశతో రాష్ట్రాన్ని, విద్యుత్ రంగాన్ని నాశనం చేసిన ఘనత జగన్ దే అంటూ ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబుకు ఏ సంబంధం లేదు: కాల్వ శ్రీనివాసులు**

కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ ఓర్వటం లేదని రాయదుర్గం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు అన్నారు. మొన్న రైతు కోసం, ఇవాళ కరెంట్ చార్జీల పెంపుపై ర్యాలీ హాస్యాస్పదంగా ఉందన్నారు. కరెంట్ చార్జీల పెంపునకు చంద్రబాబుకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాపాలే ఇవాళ ఛార్జీలు పెంపు పరిస్థితికి కారణమని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వమే విద్యుత్ కొనుగోలుకు ప్రతిపాదనలు ఇచ్చారని.. విద్యుత్ రంగాన్ని స్వార్థపూరిత ఆలోచలతో నాశనం చేశారన్నారు. అస్తవ్యస్త పాలనతో ప్రజలపై భారం మోపారని తెలిపారు. వైసీపీ చేసిన మోసానికి ఇవాళ వారే ర్యాలీలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెడుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత లేదన్నారు. వైసీపీ ఆది నుంచి అసత్యాలు ప్రచారం చేస్తోందని.. దీన్ని ప్రజలు గమనించాలన్నారు. జగన్ పాపాలు కడిగేస్తూ.. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా.. కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా తీసుకొస్తుందని కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## నాటి పాపాలు నేటికీ వెంటాడుతూనే ఉన్నాయ్

### మంత్రి బాల వీరాంజనేయ స్వామి




**ప్రకాశం:**నాడు ముఖ్యమంత్రిగా జగన్ చేసిన పాపాలు నేటికీ రాష్ట్ర ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజలపై నాడు విద్యుత్ భారాలు మోపి నేడు ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాను పెంచిన చార్జీలపై తన పార్టీ శ్రేణులతోనే ధర్నాలు చేయించడం సైకో చర్య. ఏపీఈఆర్సీ అనుమతించిన దాని కన్నా రూ.19 వేల కోట్లు అదనంగా విద్యుత్ కొనుగోళ్లకు ఖర్చు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యూనిట్ రూ.5 లకే వచ్చే విద్యుత్‌ను కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.14 కు కొనుగోలు చేసింది జగన్ కాదా అని నిలదీశారు. జగన్ తన అవినీతిని ప్రజలపై సర్దుబాటు ఛార్జీల రూపంలో భారం మోపేందుకు నాడే ఏపీఈఆర్సీ అనుమతి కోరింది వాస్తవం కాదా అని అడిగారు. జగన్ అవినీతి, ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. ఇవ్వన్నీ తెలిసి కూడా దొంగే దొంగ అన్నట్టు జగన్ తీరు ఉందంటూ విమర్శలు గుప్పించారు. పవర్ చార్జీలు పెంచినందుకే జగన్‌కు ప్రజలు పవర్ పీకేశారన్న విషయం జగన్ తెలుసుకోవాల్నారు.. జగన్ ఇకనైనా ప్రజలను మోసం చేయడం మానుకొని వాస్తవాలు గ్రహించాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హితవుపలికారు.

**జగన్‌ది తుగ్లక్ చర్యే: మంత్రి గొట్టిపాటి**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన జగన్ రెడ్డి హయాంలోనే జరిగిందని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే చార్జీలను పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయన్నారు. 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదని అన్నారు. జగన్ విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రతిపాదించి.. నేడు వాటిపై ధర్నాలు చేయడం తుగ్లక్ చర్య అంటూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు.

**వైసీపీ నిరసనలు...** కాగా.. కరెంట్ చార్జీల పెంపునకు నిరసగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పోరుబాటకు దిగింది. విశాఖపట్నంలోని గురుద్వార్ జంక్షన్ నుంచి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వరకు వైసీపీ నేతల పాదయాత్ర చేపట్టారు. మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, వైసీపీ నేతలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి కడప జిల్లాలో వైసీపీ నిరసన ర్యాలీలు చేపట్టింది. పులివెందుల్లో ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా వైసీపీ నేతలు ర్యాలీలు నిర్వహించారు.

## విద్యుత్ ఛార్జీలపై వైసీపీ పోరుబాట




**అమరావతి:**కరెంట్ ఛార్జీల పెంపుపై వైసీపీ పోరుబాటను నిర్వహించింది. చంద్రబాబు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఆరోపిస్తు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది. రాష్ట్రప్రజలపై రూ. 15 వేల కోట్ల అదనపు భారం మోపిందని ఆరోపించింది. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరిలో మాజీ మంత్రి రోజా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబు ష్యురిటీ.. బాదుడు గ్యారంటీ అన్నట్లుగా చంద్రబాబు పాలన ఉందని విమర్శించారు. ఓటేసిన ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం కాటేస్తుందని ఆరోపించారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసనలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని, ఎన్నికలకు ముందు మాటలకు ఇప్పటి చేతలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అమరావతికి లక్ష కోట్లు ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో విద్యుత్ బిల్లులు తగ్గించాలని రైతులు డిమాండ్ చేస్తే వారిపై కాల్పులు జరిపిన ఘనుడు చంద్రబాబు అన్ని ఆరోపించారు.

## విద్యుత్‌పై నాలుక మడతేసిన చంద్రబాబు

### ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి - వైకాపా ఆందోళనలో విమర్శలు గుప్పించిన అంబటి

**గుంటూరు:**మేం వస్తే..విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం... కరెంట్ సక్రమంగా ఇస్తామన్న బాబు ఇప్పుడు మాటమార్చి ప్రజలపై భారం మోపుతున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ ఏపీ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గుంటూరులో నిర్వహించిన వైసీపీ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. 'తమ్ముళ్లు మీరు మాకు ఓటు వేయండి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తగ్గించడం సంగతి దేవుడు ఎరుగు, చార్జీల మోత మోగుతుంది. వైసీపీకి 11 సీట్లు అనుకోవద్దు, సంబర పడవద్దు.. 40 శాతం ఓట్లు ఉన్నాయి అన్న విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. సిఎంగా జగన్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని ఇచ్చిన జగన్మోహన్ రెడ్డిని కాదని, కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓట్లు వేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, ప్రజల తరఫున పోరాడితే, వైసీపీ నాయకులు పై సోషల్ మీడియా పేరుతో కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా టోల్ చార్జీలు వసూలు చేయాలని చూస్తుందని, ఆ విషయాన్ని నిలదీస్తే తప్పా? అని ఆయన ప్రశ్నించారు. నాతో సహా ,వైసీపీ సీనియర్ నాయకులు, అందరి మీద కేసులు పెడుతున్నారని, కేసులకు భయపడి రాజకీయాలు చేసేవాళ్లం కాదన్నారు. విద్యుత్ చార్జీలతోపాటు, ప్రజా వ్యతిరేక, పరిపాలనపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వరి ధాన్యానికి బస్తాకు కనీసంరూ. 1740 గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఇప్పటివరకు ఒక్క బస్తా కూడా గిట్టుబాటు ధరకు కొనలేదని, 1300కు, 1400కు బేరాలు ఆడి మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారన్నారు.

## మన్మోహన్ గొప్ప ఆర్థిక వేత్త

### ఆయన మరణం తీరని లోటు: జగన్



**పులివెందుల:** మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం పులివెందులలోని తన నివాసంలో జగన్ మాట్లాడుతూ పదేళ్లపాటు దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్బీఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణల తో దేశ పురోభివఅద్ధికి ఎంతగానో కృషిచేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ గా ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. ఏ బాధ్యత నిర్వహించినా ప్రతి చోటా తనదైన ముద్ర కనబరిచారని గుర్తు చేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక మహా నాయకుడిని కోల్పోయిందని చెప్పారు.

## ప్రతి కుటుంబం సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- పథకంతో ఆర్థిక స్వావలంబనతో పాటు పర్యావరణానికీ మేలు
- కరెంటు బిల్లుల భారానికి పూర్తిస్థాయిలో చెక్ పెట్టేందుకు వీలు
- మిగులు విద్యుత్ ద్వారా ఆదాయాన్ని ఆర్జించవచ్చు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ :** భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగపడుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, పథకం అమల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో పీఎం సూర్యఘర్ పథకంతో లబ్ది పొందుతున్న విశ్రాంత ఆర్ అండ్ బీ ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటిని సందర్శించారు. సూర్యఘర్ పథకం ద్వారా ఆయన ఏర్పాటు చేసుకున్న సౌర విద్యుత్ వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకోకముందు, ప్రస్తుతం వస్తున్న కరెంటు బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ వెళ్లి, సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందని.. ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటికి గతంలో దాదాపు మూడు వేల వరకు కరెంటు బిల్లు వచ్చేదని.. ఇప్పుడు పూర్తిగా జీరో బిల్లు వస్తోందని.. తాజా బిల్లును చూస్తే తన అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడంతో రూ. 325 ప్రభుత్వం నుంచి తిరిగి పొందే అవకాశం వచ్చిందన్నారు. పథకం వల్ల ఏ మేరకు ప్రయోజనాలు ఉన్నాయో ఈ సంఘటన ద్వారా తెలుసుకోవచ్చని.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా సోలార్‌రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా తిని ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్దిదారు వాటా పోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా అయిదు నెలల కిందట 3 కేవీ సామర్థ్యమున్న సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నానని.. దీంతో చాలా ప్రయోజనం పొందుతున్నానని పథకం లబ్ధిదారు, విశ్రాంత ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ తెలిపారు. రూ. 78 వేల రాయితీ లభించిందని.. ఈ పథకం చాలా ఆనందాన్నిస్తోందని.. ఇది చాలా మంచి పథకమని అన్నారు. మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల తిరిగి ఆదాయం వస్తోందన్నారు. మరో ఇద్దరికి ఈ సౌర విద్యుత్ వ్యవస్థ పెట్టించానని.. సామాజిక బాధ్యతగా మరో పది మంది పథకం ద్వారా ప్రయోజనం పొందేలా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. గుంటుపల్లిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి.. అక్కడి కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర కార్యకాలాపాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు రక్షణ కల్పించాలి

● ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి






**ఖమ్మం డిసెంబర్, 27 (నినాదం న్యూస్):** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా వర్క్ షాపు సుందరయ్య భవన్లో మెరుగు రమణ అధ్యక్షతన జరిగింది. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు పి అరుణ్ జ్యోతి, గారు హాజరై ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి ,మహిళా ఆశయాలు కర్తవ్యాలు అనే పాఠాన్ని బోధిస్తు నేడు సమాజంలో మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని పసి వయసు నుండి పండు ముసలి వరకు మహిళలపై అత్యాచారాలు హత్యలు హింస పెరుగుతున్నాయని పాలకులు ఎవరు మారినా మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నారని ఆమె విమర్శించారు. సమాజంలో మూఢనమ్మకాలు, డ్రగ్స్ మద్యం, సెక్స్ సినిమాలు, పబ్బులు, వల్ల యువత చెడు మార్గం పట్టి మహిళల మీద అత్యాచారాలకు హింసకు పాల్పడుతున్నారని తక్షణం వాటినరికట్టాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల్లో మూఢనమ్మకాలను పోషిస్తున్నారనిఆమె అన్నారు. భారత రాజ్యాంగానికిలి బిజెపి వల్ల ప్రమాదం ఏర్పడిందని దాని రక్షించుకోవాల్సిన అవసరం మన అందరికీ ఉందని ఆమె అన్నారు. దేశ ఐక్యతను కాపాడాల్సిన అవసరం సగభాగంగా ఉన్న మన మహిళ మీద ఉందని దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించే మతోన్మాద శక్తులకు, విచ్ఛిన్న శక్తులకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. మొట్టమొదటి మహిళలకు విద్య నేర్పిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా2025, జనవరి 3న విద్యార్థినులను చైతన్యపరచుటకు స్కూల్స్ కాలేజీలలో గ్రామాల్లో సెమినార్లు సదస్సులు ఏర్పాటు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళ స్కూల్స్, కాలేజీలలో ,సౌకర్యాలను మెరుగుపరచాలని ఆమె పాలకులను డిమాండ్ చేశారు .మహిళా సాధికారతకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికీ సట్ట సభల్లో 33% రిజర్వేషన్ అమలు చేయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సాధికారత కోసం తెచ్చిన రిజర్వేషన్ బిల్లును చట్టసభల్లో తక్షణమే ఆమోదించి అమలు చేయాలన్నారు. మహిళా అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో 25% కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇంటా, బయట, శ్రమ దోపిడీకీ గురవుతున్న మహిళలకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని ఆమె అన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న సమాజ గమన అభివృద్ధికి పునాదిగా ఉన్న మహిళలను రక్షించాల్సిన అవసరం ప్రభుత్వాలకు, చైతన్యవంతమైన ప్రజలకు ,ఉందని ఆమె హితవు పలికారు .మహిళల రక్షణ లేకపోతే సమాజ అభివృద్ధి కుంటుపడుతుందని ఆమె అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళల మీద ,దళితులు, గిరిజనులు, పేదల, మీద దాడులు పెరిగాయని వారు తినే తిండి మీద ,కట్టుకునే బట్టల మీద, వారి ఆచార వ్యవహారాల మీద, ఆంక్షలు విధిస్తున్నారని ఇది ప్రజాస్వామ్య లౌకిక విధానానికి వ్యతిరేకమన్నారు. మహిళా అభివృద్ధి కోసం రక్షణ కోసం తెచ్చిన చట్టాలను అధికారంలో డబ్బుఉన్న వారికిచుట్టాలుగా పనిచేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల విధానాల వల్ల ధరలు పెరిగి మహిళల మీద వారి ఆరోగ్యాల మీద భారం పడుతుందని నేడు 40 శాతం మహిళలు రక్తహీనతతో 50 శాతం పిల్లలు రక్తం లేక బాధపడుతున్నారని ధరల పెరుగుదల వల్ల పోషక ఆహార పదార్థాలు అందక వారు సరైన ఆహారం తినక వ్యాధుల బారిన పడి మరణిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు . పేద మహిళల ,రక్షణ కోసం ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలని ఆమె డిమాండ్ చేశారు. రేషన్ షాపుల ద్వారా కేరళ తరహాలో 17 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని ,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలని అమలు చేయాలని , ప్రతి మహిళకు ప్రతి నెల 2500 ఇవ్వాలని , పెళ్ళైన వారికి కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం లక్ష రూపాయలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోవాలన్నారు. పేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణము అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లిఈ కార్యక్రమంలో ఐద్వారాష్ట ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ గారు ఐద్వారాష్ట్ర కోశాధికారి, మాచర్ల భారతి, గారు జిల్లా కార్యదర్శి బండి పద్మ, గారు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ పి నాగ సులోచన మెహరునిసబేగం కే అమరావతి, జె.సునీత పి ప్రభావతి ఎస్ పకీరమ్మ ,పి సుమతి ,బెల్లం లక్ష్మి , సంఘం జిల్లా నాయకురాలు కోలేటి అరుణ ఎం నాగమణి టి విజయ, పద్మ, కే ఉమామతి, ఎస్కే షైనాబి, కుమారి, ఫరీదా, బొడ్డు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**ఆళ్లపల్లి, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని టోకెన్ సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. పంచాయతీ కార్మికుల రెండు రోజుల టోకెన్ సమ్మె కు ఏఐటియుసి పిలుపునిచ్చిందని వారన్నారు. టోకెన్ సమ్మెలో ప్రధాన డిమాండ్స్ అయినటువంటి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని,మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, 26,000 ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు, మండల నాయకులు దీకొండ మల్లేష్, రేసు సురేందర్, పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు పరమ ప్రభుదాస్, పంచాయతీ కార్మికులు భూషణం, కుమారి ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంపై దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి





**చేవెళ్ల, డిసెంబర్ 27(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గంలోని నవాబ్ పేట మండలం చించల్ పెట్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గమ్మ జాతర మహోత్సవ పండుగలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జి పామేనా భీమ్ భరత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ఎల్లపుడు గ్రామపై ఉండి గ్రామంలో ప్రతి ఒకరికి ఆయురారోగ్యాలతో సిరిసంపదలు ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ గణపురం ప్రసాద్,సాయి కుమార్ , వెంకట్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు పాండు రంగా రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, వైస్ ప్రెసిడెంట్ మొహమ్మడిన ఎన్ఎస్యు ఐ ప్రెసిడెంట్ శైక్ తిప్పు సుల్తాన్ , వెంకటయ్య,నానచ్చరి వెంకట్ రెడ్డి,దశరథ్ రెడ్డి,ఎం వెంకట్ రెడ్డి, బీరయ్య,కొండ రెడ్డి , జి.ప్రసాద్,రాజేందర్ రెడ్డి ,బేగరిరాజు,మద్దెల శ్రీనివాస్,ఎం.గోవింద రెడ్డి,పి.శ్రీశైలం,పులుసు మామిడి రాములు, డి.రవీందర్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గోదావరి సాక్షిగా టేకు కలప అక్రమ రవాణా





● అధికారులు కళ్ళు కప్పి కలపమాయం
● పుష్ప టు సినిమాని నిజం చేసిన స్మగ్లర్లు
● అధికారులకు తగ్గేది లే అంటూ సవాల్

**మణుగూరు, డిసెంబర్ 27( నినాదం న్యూస్) :** పుష్ప టు సినిమాలో అక్రమ కలప స్మగ్లింగ్ చేసిన సినిమా కథను నిజం చేసిన సంఘటన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో పినపాక మండలం గోదావరి నది పరివాహక ప్రాంతం చింతల బయ్యారం గ్రామంలో చోటుచేసుకుంది. పినపాక మండలం భూపతిరావుపేట రాయి గూడెం కొండాయిగూడెం తదితర ప్రాంతాల నుంచి గోదావరి సాక్షిగా కలప అక్రమ రవాణా జరుగుతూ ఉంది. గత మూడు నెలల నుంచి గోదావరి నదిలో నీటి ప్రవాహము పూర్తిగా తగ్గిపోవడంతో స్మగ్లర్లకు గోదావరి నది రాజబాటగా మారిపోయింది. గోదావరి అవతల భాగంలో ఉన్న చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి టేకు కలపను స్మగ్లర్లు రాత్రి వేళల్లో గోదావరి నదిని దాటిస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నట్లుగా వినికిడి.గురువారం రాత్రి చింతల బయ్యారం వద్దనున్న గోదావరి నుంచి చత్తీస్గడ్ నుంచి తరలించిన టేకు కలపను నదిని దాటిస్తున్నారు. ఈ క్రమంలో నదీ పరివాహక ప్రాంతాల్లో అలజడి కావడంతో స్మగ్లర్లు చీకట్లో దాక్కుని మరలా ఒక గంట సేపు తర్వాత యధాతథంగా టేకు కలపను తెలంగాణ ప్రాంతానికి తరలించారు. స్మగ్లర్లు చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి టేకు కలపను అక్రమ మార్గంలో తరలించే ప్రయత్నంలో పుష్ప టు సినిమాని ఫాలో అవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.రెండు రాష్ట్రాల్లో స్మగ్లర్ తో చేతులు కలిపిన బడాబాబులు అధికారులు కళ్ళుగప్పి చాకచక్యంగా విలువైన టేకు కలపను వరంగల్ హైదరాబాద్ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం రోజు అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి స్మగ్లింగ్ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అప్పటికే స్మగ్లర్లు ఎంతో చాకచక్యంగా తమ పనిని తాము అవలీలగా చేసుకోగలిగటం అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనం. ఆ తర్వాత అటవీశాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టిన స్మగ్లర్లు ఆచూకీ దొరకపోవడంతో నిరాశ మిగిలింది అటవీ శాఖ అధికారులకు. స్మగ్లర్లు అతి తెలివిగా రెండు రాష్ట్రాలలో నిఘాని పటిష్టపరిచి విలువైన టేకు కలపను మూడో కంటికి కనిపించకుండా రాత్రికి రాత్రి అక్రమ రవాణా చేస్తున్నారు.

అదిగో పులి ఇదిగో పులి.. పుష్ప టు సినిమాలో లాగా స్మగ్లర్లు పులి సంచరిస్తున్నట్లుగా ముందుగా పుకార్లు సృష్టించారు. ఈ పుకార్లు నమ్మిన అటవీ శాఖ అధికారులు దృష్టి అంత పులి పై సారించారు. పులి అక్కడ సంచరిస్తుందని ఇక్కడ సంచరిస్తుందని పులి పాదముద్రలు కనిపించాయని స్మగ్లర్లే పుకార్లు పుట్టించి అటు అటవీ శాఖ అధికారులను కల్లుగప్పి అవలీలగా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. స్మగ్లర్ల పుకార్లను నమ్మిన అడివిశాఖ అధికారులు అడవులన్నీ గాలింపు చర్యలు చేపట్టి ఎక్కడా పులి ఆచూకీ కనుగొనలేకపోయారు. ఇదే పుష్ప టు సినిమాలో జరిగిన సంఘటన ఇక్కడ యదార్థ సంఘటన జరగటం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. దీనిపై అటవీ శాఖ ఉన్నతాధికారులు ఎవరు నోరు మెదపడం లేదు. స్మగ్లర్లు కూడా కలపను తరలించే విషయంలో ఎక్కడా తగ్గేది లేదంటున్నారు. స్మగ్లర్లు ఆచూకీ అక్రమ రవాణా గుర్తైన కలపను పట్టుకోవడంలో సంబంధిత అటువిశాఖ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12,000 ఇవ్వాలి

● మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్



**ఖమ్మం, డిసెంబర్27(నినాదం న్యూస్):** గత ఎన్నికల నాడు భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12,000 ఇస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని సంవత్సరం దాటినా కూడా ఆ హామీని అమలు చేయకపోవడం అన్యాయమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు.శుక్రవారం నాడు రఘునాథపాలెం మండలం వేపుకుంటలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఎలాంటి భూమిలేని వ్యవసాయ కార్మికులు రెక్కల కష్టంతో కుటుంబాలు నడుపుతున్నారని అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండేందుకు వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయల పథకాన్ని తక్షణమే అమలు తీసుకురావాలని విధివిధాలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.పథకాలు ప్రకటించేటప్పుడు అందరికీ ఇస్తామని చెప్పి అమల్లోకి తీసుకొచ్చేముందు అనే ఒక కోతలు, కోరులు పెడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు పథకానికి విధివిధానాలు ప్రకటించాలని కోరారు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 ఆడబిడ్డలు అందరికి ఇస్తామన్న పథకాన్ని కూడా అటుకెక్కించాలని ఆయన విమర్శించారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని బిజెపి ఆర్ఎస్ఎస్ లు అంబేద్కర్ పై పేటెంట్ హక్కు తీసుకోవడం కోసం కొత్తగా ఎత్తులు వేస్తుందని,అంబేద్కర్ మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని ఆయన గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అంబేద్కర్ ఏనాడు అంగీకరించలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు అంబేద్కర్ కు కొన్ని రాజకీయ పార్టీలపై విధానపరమైన విభేదాలు వారి మధ్య ఉండవచ్చు ఏమో కానీ దేశానికి మనువాదం ప్రమాదకరమైన బలమైన అభిప్రాయం కలిగినవాడని కుల మత ఉన్మాదాలకు హిందూ మాత్రమే కారణమని బౌద్ధ మతాన్ని స్వీకరించిన అంబేద్కర్ ని బిజెపి నేత నేతల ఆంతరంగికంలో అందుకే అంబేద్కర్ ని పార్లమెంట్లో బయట అవమానిస్తున్నారు. ఇలాంటి అవమానకర చేయటమే పనిగా పెట్టుకున్న బిజెపి ఆర్ఎస్ఎస్ తమ వైఖరి మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఇందిరమ్మ ఇండ్లు అర్హులను గుర్తించి ఇవ్వాలని రాజకీయ పార్టీల నేతల ప్రమేయం లేకుండా చేయాలని ఆయన సందర్భంగా అన్నారు. గడిచిన కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆశా కార్యకర్తల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్వస్తి చెప్పాలని సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఝాన్సీ ఆవుల మంగుతాయి మండల కార్యదర్శి లక్ష్మణ్ రామనాథం ధరావత్ లక్ష్మణ్ శ్రీను శంకర్ సత్యం లక్ష్మీనారాయణ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# మన్మోహన్‌సింగ్ మరణం తీరని లోటు




**ఖమ్మం, డిసెంబర్27(నినాదం న్యూస్):** ఖమ్మం నగరం 15వ కొత్తగూడెం బత్తి దావకంలో మన్మోహన్ సింగ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆయన మృతి చెందడంతో భారతదేశంలో ఒక మంచి వ్యక్తిని కోల్పోయారు 10 సంవత్సరాలు మంచి ప్రధానమంత్రిగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతులు నాగేశ్వరావు బత్తి దావకంలో డాక్టర్ సాయి శ్రీ మేడమ్ పల్లెబోయిన పుల్లారావు పగడాల సత్యనారాయణ బండ్ల వెంకటేశ్వర్లు ఇళ్ల కళ్ళ శ్రీనివాసరావు పడాల హరికృష్ణ సామినేని మోహన్ రావు కర్రీ వెంకన్న రావూరి మాధవరావు పొదిల భద్రయ్య సింగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు

● ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి





**ఖమ్మం, డిసెంబర్27( నినాదం న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సంజీవరెడ్డి భవన్లో డిసిసి అధ్యక్షుడు పువ్వల దుర్గాప్రసాద్ తో కలిసి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఎంపీ మాట్లాడుతూ దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయింది. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన పంజాబ్ లో జన్మించగా, అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారు,2004 - 2014వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. దేశము ఓ మహోన్నతమైన వ్యక్తిని కోల్పోయారని చాలా బాధగా ఉందని ఈ సందర్భంగా విచారణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుంపల రవికుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ

● రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్
● ఖమ్మం రూరల్, నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన హౌజింగ్ ఎండి



**ఖమ్మం, డిసెంబర్-27:( నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మోతి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను రాష్ట్ర హౌజింగ్ ఎండి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని తెలిపారు. ప్రతి రోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని ఎండి అధికారులకు తెలిపారు. ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని ఎండి అన్నారు. ఎండి తనిఖీల సందర్భంగా డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, ఎంపీడీఓ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు నోచుకోలేదు



**కొడంగల్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** కొడంగల్ ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ పట్టణ అభివృద్ధి ఎందుకు చేపట్టడం లేదని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బి గుల్షన్ ప్రశ్నించారు. కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి ఇరుకుగా ఉండటంతో ప్రతినిత్యం వాహనదారులు నరకాయతన పడుతున్నారని, అంబేద్కర్ కూడలిని వెడల్పు చేస్తామని ఇదివరకే అధికారులు పరిశీలించారు కానీ పనులు చేపట్టలేదన్నారు. వినాయక చౌరస్తా పరిస్థితి కూడా అధ్వానంగా మారిందని, ఒక వాహనం వస్తుంటే మరో వాహనం ఆగాల్సిందేననీ, ఆర్టీసీ బస్టాండ్ ముందు కాంప్లెక్స్ నిర్మాణం చేపడ్తామని చెప్పి నెలలు గడుస్తున్న అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇక లిషాదీఖానాలి లి(ఉర్దూ ఘర్)లి దుస్థితి గురించి ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా.. అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేవలం కాగితాలకే పరిమితం అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా..కొడంగల్ పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టలేదని అసహనం వ్యక్తం చేశారు.. కొడంగల్ పట్టణంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా కొడంగల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కొడంగల్ పట్టణంలోని వార్డుల్లో మిషన్ భగీరథ తాగు నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రాబోయే వేసవి కాలంలో తాగునీటి కోసం ప్రజలకు మరిన్ని ఇబ్బందులు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఎండీ.సర్తజ్ హుసేన్, సయ్యద్ ముస్తఫా, షేక్ ఆబీద్, షేక్ రోమన్, ఎండీ. అజహర్, ఎండీ. మూర్తజా, ఎండీ. అమిర్ హుసేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాకే కార్మాగారాన్ని తెరిపించాలి

**మంగపేట, డిసెంబర్ 27 ( నినాదం న్యూస్ ) :**
బిల్ట్ పరిశ్రమలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాకనే బిల్ట్ పరిశ్రమను తెరిపించాలని కార్మికులు బొరడ భాస్కర్, బూర ముత్తయ్య, కూస రాంచందర్, గాజర్ల స్వామి లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కమలాపురంలో అంబేద్కర్ సెంటర్లో స్థానిక విలేకరులతో బిల్ట్ కార్మికులు మాట్లాడుతూ ఇటీవల మంగపేట మండలంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క బిల్ట్ పరిశ్రమను త్వరలో తెరిపిస్తామని, కొన్ని కొన్ని టెక్నికల్ ఇబ్బం దులు ఉన్నాయని వాటిని పరిష్కరించి పరిశ్రమను అగ్రిమెంట్ చేపిస్తామని హామీ ఇవ్వడం సంతోషం అన్నారు. అదే విధంగా బిల్ట్ కంపెనీ మూతపడడంతో నష్టపోయిన ర్మికులను సైతం ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు . గత కొంత కాలంగా తమకు నష్టం జరిగిందని బిల్ట్ కార్మికులు పోరాటాలు చేస్తున్నా అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఎవ్వరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు పరిశ్రమను ఎవరికి విక్రయించవద్దని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా విక్రయిస్తే కార్మికులందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. బిల్ట్ యాజమాన్యం, బిల్ట్ కార్మిక జేఏసీ నాయకులతో పాటు ఫిన్ క్విస్ట్, రాధా స్టీల్స్ సంస్థలు సైతం కార్మికులను నిలువునా ముంచారని ఆరోపించారు.

## భారత మాజీ ప్రధానికి ఘన నివాళులు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
బారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా ఆయనకు ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాలు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు జిల్లా కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం సెంటర్లో మాజీ ప్రధాని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, జిల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలి

### - సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ భాషా



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంపీ అంజాద్ భాషా పిలుపునిచ్చారు. సీపీఐ పార్టీ వంద ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ములుగు మండలం రాయినిగూడెం, లాలాయగూడెం, కాసిందేవ్ పేట, పత్తిపల్లి, పొట్లాపూర్, అబ్బాపూర్, మల్లంపల్లి, ఇంచర్ల, తదితర గ్రామాల్లో సిపిఐ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ దేశంలో 1925 సంవత్సరంలో ఆవిర్భవించి అనేక ప్రజా పోరాటాలను నిర్వహించి స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందన్నారు. స్వాతంత్రం అనంతరం ప్రజలకు ఉపయోగమైన చట్టాలలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఉపాధి హామీ పథకం అటవీకుల చట్టం, సమాచార హక్కు చట్టం, భవనిర్మాణ కార్మిక చట్టాలను తీసుకువచ్చి ప్రజా ప్రయోజనం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ నిలబడిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు రాజ్యాంగం పరిరక్షణ కొరకు సమస్యల పరిష్కారం కొరకు సమరశీల పోరాటాలకు ప్రజలు కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు మంకిడి కృష్ణ, ఆగబోయిన సాంబయ్య, గొంది సాంబయ్య, తిరుపతి, గుడి మీద సదయ్య, మట్టేవాడ రాజయ్య, మర్రి స్వామి, మహేందర్, డి రాజు, ముత్తయ్య, లక్ష్మయ్య, లక్ష్మి, సమ్మక్క సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రజా సంఘాల మండల అధ్యక్షుడిగా ఆదినారాయణ

**మంగపేట, డిసెంబర్ 27 ( నినాదం న్యూస్ ) :**
ఆదివాసి ప్రజా సంఘాల మంగపేట మండల అధ్యక్షుడిగా మండలంలోని చుంచుపల్లి గ్రామానికి చెందిన పోలెబోయిన ఆదినారాయణ ఎన్నికయ్యారు. శుక్రవారం మండలంలోని మల్లూరు గ్రామ సమీపంలోని సమ్మక్క సారక్కల సన్నిధిలో జరిగిన సమావేశంలో ఆదివాసి ప్రజా సంఘాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివాసి ప్రజా సంఘాల మంగపేట మండల నూతన కమిటీ అధ్యక్షుడుగా పోలెబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా తాటి నాగరాజు, ఉపాధ్యక్షుడుగా డబ్బుల ముత్యాలరావు, కార్యదర్శులుగా ఎట్టి సారయ్య, తోలెం సుధాకర్, పూనెం రాములు, కల్తి రామకృష్ణ, కొమురం రవి, కోశాధికారులుగా పోదెం నాగేష్, జబ్బ నరేష్ , అన్నెబోయిన సమ్మయ్య, పూనం ప్రశాంత్, సలహాదారులుగా గొప్ప వీరయ్య, తోలెం నరసింహారావు, నల్లెబోయిన లక్ష్మణరావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మారబోయిన గోవర్ధన్, మద్దెల స్వామి, సమ్మక్క సారక్క పూజారి పిట్టల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ భూత్ కమిటీల ఎన్నిక



**నర్సంపేట, డిసెంబర్ 27(నినాదం న్యూస్ ):**
నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 లో బాగంగా భూత్ కమిటీలను నియామకాలు జరిగాయి.నర్సంపేట టౌన్ రిటర్నింగ్ ఆఫీసర్ సహా ఎన్నికల ఇంచార్జ్ కొంకిసా విగ్నేష్ గౌడ్, సీనియర్ నాయ కులు శీలం సత్యనారాయణ గౌడ్, ఓబిసి మోచ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్ గారి ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకొని బూత్ కమిటీలను నిర్మించడం జరిగింది. బూత్ కమిటీ ఎన్నికల్లో 175 బూత్ అధ్యక్షులుగా బూర్గు సాయిరాజ్ గౌడ్,176 బూత్ అధ్యక్షులుగా చిలుక కుమారస్వామి ,159 బూత్ అధ్యక్షులుగా పోలు సత్యం లను భారతీయ జనతా పార్టీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నికల్లో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శీలం సత్యనారాయణ గౌడ్, పంజాల రాము గౌడ్, కొంపెల్లి రాజు, గూడూరు సందీప్ పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

### -ఇద్దరు యువకులపై కేసు నమోదు




**కోదాడ, డిసెంబర్ 26 (నినాదం న్యూస్):**
కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ శివారు లో ఎక్సైంజ్ పోలీసులు దాడులు నిర్వహించి శుక్రవారం 900 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు యువకులు మీసాల మ ధు, ఇంజమూరి యశ్వంత్ పై కేసు నమో దు చేసినట్లు పోలీసుల తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శంకర్ మాట్లాడు తూ.... నిషేధిత గంజాయిని నిర్మూలిం చేందుకు ఎక్సైజ్ పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి సేవించిన, విక్రయించిన, నిల్వ ఉంచిన సమాచారం అందించాలని తక్షణమే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# పోలీస్ స్టేషన్లో కేసులు పెండింగ్ లేకుండా చూడాలి

### భూపాలపల్లి డీఎస్పి సంపత్ రావు



**భూపాలపల్లి, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):**
పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు విచారణ పూర్తి చేయాలని డి.ఎస్.పి సంపత్ రావు అధికారులను ఆదేశించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన భూపాల్ పల్లి డి.ఎస్.పి ఏ సంపత్ రావు భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నాడు తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్క నాటి పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్,రమేష్, హొంపాల్, శ్రీలత ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పైసలు తీసుకుని పట్టాలు చేస్తున్నారు



**మంగపేట, డిసెంబర్ 27 ( నినాదం న్యూస్ ) :**
మంగపేట మండలంలో రెవెన్యూ అధికారులు గిరిజనేతరుల దగ్గర ( ముడుపులు ) పైసలు తీసుకుని ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులకు దొంగ పట్టాలు చేస్తున్నారని ఆదివాసి ప్రజాసంఘాల సలహాదారు తోలెం నరసింహారావు ఆరోపించారు. శుక్రవారం మండలంలోని మల్లూరులో సమ్మక్క సారక్కల సన్నిధిలో ఆదివాసి ప్రజాసంఘాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి ప్రజాసంఘాల సలహాదారు తోలెం నరసింహారావు మాట్లాడుతూ మంగపేట మండలంలో ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు గిరిజనుల భూములను ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు గిరిజనేతరులు ఇచ్చే ముడుపులు తీసుకొని గిరిజన చట్టాలకు విరుద్ధంగా ,1/59 ,1/70 , పెసా చట్టాలకు విరుద్ధంగా వ్యతిరేకంగా ప్రభుత్వ భూములు, గిరిజనుల భూములు, ఫారెస్ట్ భూములు ఆక్రమించుకున్న గిరిజనేతరులకు సహకరించి గిరిజనేతరులకు దొంగ పట్టాలు చేస్తున్నారని ఆరోపించారు. మంగపేట రెవెన్యూ అధికారులు గిరిజన, ఏజెన్సీ, పెసా, 1/59,1/70 చట్టాలను తుంగలో తొక్కి గిరిజనేతరులకు చేసిన పట్టాలను రద్దు చేయాలని,దొంగ పట్టాలు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలో 5వ, 6వ షెడ్యూల్ రచించిన భారత రాజ్యాంగ నిర్మాత జైపాల్ సింగ్ ముండ జయంతిని పురస్కరించుకుని మంగపేట మండల కేంద్రంలో తెలంగాణ సెంటర్ వద్ద జనవరి 3వ తేదీన జైపాల్ సింగ్ ముండ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేయాలని ఆదివాసి ప్రజాసంఘాల నూతన కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి ప్రజా సంఘాల సలహాదారులు గొప్ప వీరయ్య, నల్లెబోయిన లక్ష్మణరావు, నాయకులు పోలెబోయిన ఆదినారాయణ, తాటి నాగరాజు, డబ్బుల ముత్యాలరావు, ఎట్టి సారయ్య, తోలెం సుధాకర్, పూనెం రాములు, కల్తి రామకృష్ణ, కొమురం రవి, పోదెం నాగేష్, జబ్బ నరేష్ , అన్నెబోయిన సమ్మయ్య, పూనం ప్రశాంత్, మారబోయిన గోవర్ధన్, మద్దెల స్వామి, సమ్మక్క సారక్క పూజారి పిట్టల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# రుద్రగూడెం గ్రామంలో పులి సంచారం

### -భయాందోళన గ్రామస్తులు



**నర్సంపేట, డిసెంబర్ 27(నినాదం ):**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లి మండలంలో గురువారం అర్ధ రాత్రి పులి సంచారంతో ప్రజలు బయాందోళనలకు గురౌతున్నారు.సంచరించిన పాదం గుర్తులు శుక్రవారం చూసిన ప్రజలు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడం జరిగింది. నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన మంకయ్య అనే రైతు వ్యవసాయ భూమిలో మిర్చి సాగు చేస్తున్నారు. పురుగుల మందు, పిండి బస్తాలు పిచికారి చేసే క్రమంలో పులి అడులను రైతు మంకయ్య గుర్తించడం జరిగింది. పులి సంచారిస్తున్న సమాచారం గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు అందజేశారు.దీంతో అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్ పెద్ద పులి సంచరించిన రుద్ర గూడెం పరిసర గ్రామాల్లో సందర్శించి పులి అడుగు జాడలను, అచ్చులను సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ రవికిరణ్ మాట్లాడుతూ క్యాట్ జాతి కి చెందిన పులి అడుగులు 10-12 ఇంచులు ఉంటాయని, అది నడిచేటప్పుడు కాలి గోళ్ళను వెనక్కి వంచుతుందన్నారు. గోళ్ళ ముద్రలు పడకుండా కేవలం దాని అడుగు మాత్రమే పాడితుందన్నారు. డాగ్ జాతి కి చెందిన హైనా నడిచేటప్పుడు గోళ్ళ ముద్రలు కూడా పడతాయని ఆయన వివరించారు. హైనాలు గుంపులుగా తిరుగుతాయని, వీటి వల్ల చిన్న పిల్లలకు ప్రధాకరమని హెచ్చరించారు.రుద్ర గూడెం , నాగయ్య పల్లి గ్రామా లలోని గ్రామస్తులు భయాందోళనలో గురౌతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి గ్రామస్తులకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# జనం గుండెల్లో సీపీఐది మహొన్నత స్థానం



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):**
బ్రిటిష్ పాలకుల కబంద హస్తాల్లో మగ్గుతున్న భారత దేశానికి విముక్తి కలిగించేందుకు ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందని, నూరేళ్ళ పార్టీగా జనం గుండెల్లో సిపిఐ మహున్నత స్థానం సంపాదించుకుంది అని సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. సిపిఐ శతవార్షికోత్సవాలను పురస్కరించుకొని అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో నినాదంతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న సిపిఐ ని మొగ్గలోనే తుంచివేయాలని అనేక కుట్రలు పన్నినా ప్రజాబలంతో కుట్రలను ఎదురించి నాటి నుంచి నేటివరకు అజేయంగా నిలిచిందని అన్నారు. స్వాతంత్రం అనంతరం ఆధునిక భారత దేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. కూడు, నీడ లేని పేదల అభ్యున్నతికి, కార్మికులు, కర్షకుల హక్కులకోసం, ప్రజాస్వామ్య రక్షణకోసం, బలహీన వర్గాల సంక్షేమంకోసం అనేక ఉద్యమాలు నిర్మించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో కులపీడన మతోన్మాదం, ఆర్థిక దోపిడీ విస్తృతంగా కొనసాగుతోందని, కార్పొరేట్లకు దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతున్న తరుణంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలకు ఊపిరి పోస్తూ దోపిడి లేని సమాజ నిర్మాణంకోసం నిరంతరం సిపిఐ పోరాడుతోందన్నారు. ప్రజా పోరాటాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానేనని, నాటి స్వతంత్ర పోరాటం మొదలు, తెలంగాణ విలీనంకోసం, స్వేచ్ఛాయుత తెలంగాణ కోసం, కార్మిక, కర్షక, పేదవర్గాల సంక్షేమంకోసం జరిగిన అనేక పోరాటాల్లో సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు.వందేళ్లుగా సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలు భావితరాలకు స్ఫూర్తి అని, మరో వందేళ్లైనా సిపిఐ ప్రజలపక్షం వీడబోమన్నారు. సిపిఐ శతవసంతాలను పురస్కరించుకొని జిల్లా గురువారం అనంతగిరి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారని పేర్కొన్నారు. అదేవిధంగా ఈనెల 30వ తారీఖున మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం నల్లగొండలో జరిగే పార్టీ ప్రారంభ సభకు తరలి వెళ్తున్నట్లుగా తెలిపారు. ఈ ప్రారంభ సభకు జిల్లా వ్యాప్తంగా, అనంతగిరి మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, వామపక్ష భావజాలాలు ఉన్న ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.

# కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

- సిపిఎం అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ




**కోదాడ/అనంతగిరి డిసెంబర్ 26 (నినాదం న్యూస్):**
పేద ప్రజల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో జుట్టుకొండ వీరయ్య అధ్యక్షతన సిపిఎం అనంతగిరి మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి అని వారన్నారు.భారతరత్న డాక్టర్ బీ ఆర్అంబేద్కర్ ప్రపంచ దేశాలు గౌరవించ దగ్గ నాయకుడు మేధావి అని అన్నారు.ఏ వ్యక్తి అయినా తన కోసం తన కుటుంబ కోసం మాత్రమే ఏదైనా చేస్తాడు కానీ అంబేద్కర్ తన కోసం తన పిల్లల కోసం కాకుండా దేశ ప్రజల అందరి భవిష్యత్తు కోసం తన ప్రాణాన్ని కూడా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన మహా మేధావి అన్నారు. తక్షణమే అమిత్ షా పార్లమెంటులో గల అంబేద్కర్ విగ్రహం పాదాలకు నమస్కారం చేసి క్షమాపణలు కోరి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు షేక్ కబీర్దాస్, వెంపటి శ్రీనివాస్, జుట్టు కొండ వీరయ్య ,సాద కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి కోసం ఫొటో దిగడానికి వెళ్తూ అనంతలోకాలకు



**చింతపల్లి, డిసెంబర్ 26 (నినాదం న్యూస్):**
ఇందిరమ్మ ఇంటి కోసం ఫోటో దిగడానికి తన స్వగ్రామానికి వెళ్తూ ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని వింజమూరు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తాటికోలు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి రాములు (39) మంచాల గ్రామంలో ఉన్న ఒక ఫంక్షన్ హాల్ లో సూపర్వైజర్ గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. అయితే తన స్వగ్రామంలో ఇందిరమ్మ ఇంటి కోసం ఫోటో దిగాలన్న ఆనందంలో తన బైక్ పై బయలుదేరాడు. మండలంలోని వింజమూరు పరిధిలోని శ్రీ హరి హర క్షేత్రం సమీపంలో రంగారెడ్డి జిల్లా ,లింగంపల్లి గ్రామానికి చెందిన మూడావత్ ప్రదీప్ తన కారును ఎలాంటి ఇండికేటర్స్ గాని, ఎలాంటి జాగ్రత్తలు కూడా తీసుకోకుండా రోడ్డు పక్కనే ట్రాఫిక్ లైన్ పై ఆపి ఉంచడంతో, వర్షంలో వస్తున్న తోటపల్లి రాములు ఆగి ఉన్న కారును వెనుక నుంచి ఢీకొడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పై చట్ట రీత్యా చర్య తీసుకోవాలని మృతుని బంధువు వెలిజర్ల ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు.

## రెడ్డిబావిలో దొంగల హల్ చల్



**చౌటుప్పల్ డిసెంబర్ 27(నినాదం న్యూస్):**
మండలంలోని రెడ్డిబావి గ్రామంలో దొంగలు హల్చల్ చేశారు. గ్రామానికి చెందిన నందగిరి సురేష్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రూ.10వేలు నగదును ఎత్తుకెళ్లారు. ఈ గ్రామంలో గత ఆరు నెలల నుంచి పలు ఇళ్లల్లో చోరీలు జరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. విషయం తెలుసుకున్న క్రైమ్ ఎస్ఐ యాదగిరి సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.చోరీలు చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను. కోరారు.

## మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 26 (నినాదం న్యూస్):**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారత దేశానికి తీరని లోటు అని, ఆయన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.... మన్మోహన్ సింగ్ 2004 నుండి 2014 వరకు భారతదేశం యొక్క ప్రధానమంత్రిగా సేవలను అందించి,విద్య, పరిపాలనను సమానంగా విస్తరింపజేసిన అరుదైన రాజకీయ నాయకుల్లో ఒకరు అని కొనియాడారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలకపాత్ర పోషించారు. దేశానికి ఆయన చేసిన సేవ, ఆయన రాజకీయం జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, చుండూరి వెంకటేశ్వరరావు, డేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య ,జొన్నలగడ్డ కోటేశ్వరరావు, గుర్రం వెంకటరెడ్డి, బాబు నాయక్ వేదాంతరావు, సైదులు నాయక్, బోడపుడి సత్యనారాయణ, కీత లక్ష్మీనారాయణ నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఉమ్మడి హైదరాబాద్-రంగారెడ్డి-మెదక్ జిల్లా
శనివారం, తెలంగాణ
28 డిసెంబర్ 2024
www.ninadam.co.in

# మల్కాజ్గిరిని అన్నివిధాల అభివృద్ధి చేస్తా..

● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, డిసెంబర్, 27 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ పరిధిలోని సికింద్రాబాద్ రైల్ నిలయంలోని రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ జైన్ గారితో సమావేశమైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గత ఏడాది కాలంగా రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయించడం కోసం పక్కా ప్రణాళికతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలను సమన్వయ పరుస్తూ వాజపేయి నగర్ గౌతమ్ నగర్ ఆర్.యు బి మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన అన్ని అనుమతులు పొందిన ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం రైల్వే అధికారులను కలిసి త్వరితగతిన బ్రిడ్జి ల నిర్మాణం మొదలుపెట్టాలని కోరుతూ బ్రిజీల నిర్మాణం కోసం రైల్వే అధికారులు సహకారం చాలా ఉన్నదని అందుకు మల్కాజిగిరి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి ఆర్. కె పురం పై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మించాలని,తుర్కపల్లి ఆర్.యు.బి నిర్మాణం కోసం అన్ని అనుమతులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లభించాయని రైల్వే శాఖ పనులు త్వరగా ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు.బొల్లారం బజార్ కొత్త బస్తీ ప్రాంతంలో రైల్వే స్థలంలోని నాలా సమస్యను టన్నెల్ విస్తరించి పరిష్కరించాలని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడ శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ మరియు మల్కాజిగిరి లోని రైల్వే క్వార్టర్స్ దుర్గా మాత టెంపుల్ దశాబ్దాలుగా క్రితం ప్రతిష్టించడం జరిగింది, ఈ ఆలయాలను కూల్చి వేయాలని రైల్వే అధికారులు నోటీసులు జారీ చేయడంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారిని ఆశ్రయించడంతో ఈ రైల్వే జనరల్ మేనేజర్ తో జరిగిన సమావేశంలో దశాబ్దాలుగా అక్కడి ప్రజలు నమ్మకంగా అమ్మవార్లను కొలవడం, తెలంగాణ రాష్ట్ర ప్రతీక అయిన బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని కాపాడాలని, ఆలయాలను కూల్చే ఆలోచన విరమించుకోవాలని.వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్ లో రైల్వే స్థలం ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న చిన్నపాటి స్థలంలో స్థానిక పేద మహిళలు కుట్టు మిషన్ ఏర్పాటు చేసుకుని,జీవనోపాధి సాగిస్తున్నారని, ఆ స్థలం ఖాలి చేయాలని రైల్వే అధికారులు బోర్డు ఏర్పాటు చేశారని, మహిళలకు న్యాయం.చేయాలని ఎమ్మెల్యే కోరారు.సానుకూలంగా స్పందించిన అరుణ్ జైన్ త్వరలోనే వాజపేయి నగర్ గౌతమ్ నగర్ ఆర్.యు.బి.లు ప్రారంభం అవుతాయని , ఆర్.కే పురం పై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మాణం కోసం కూడా ప్రతిపాదనలు పంపిస్తామని ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామనిఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,సీనియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, జీ.కే.హనుమంతరావు , చిన్న యాదవ్ రాజశేఖర్ అన్నారు.

## మాజీప్రధానికి చిత్రకారుడి నివాళులు



**కొడంగల్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** మాజీ ప్రధాని డా"మన్మోహన్ సింగ్ మరణవార్త విన్న ప్రముఖ చిత్రకారుడు డా"సున్నపు అశోక్ మన్మోహన్ సింగ్ చిత్రపటం గీసి నివాళులర్పించారు. భారతదేశం చిత్రపటంలో మన్మోహన్ సింగ్ చిత్రం ఉండేటట్లుగా కార్టూన్ పై బొమ్మగీసి నివాళులర్పించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళులర్పించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దివంగతులు కావడంతో టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, అధ్యాపక, అధ్యాపేకేతర సిబ్బంది పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు

● కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు . బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డా. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, %చీవీజ% అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, ప్రసాద్, నాగి రెడ్డి, హారి, నాగరాజు, ఉస్మాన్, పిల్లి ఆంజనేయులు, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్, తులసి, అరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలిపిన కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే ఎం ప్రతాప్ ప్రగాఢ సంతాపం తెలుపుతూ, అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్లో, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీసెల్ అధ్యక్షులు జలీల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముహమ్మద్ కాజా, మేకల ఎల్లయ్య , షేక్ బాబు మియా, పాషా, వాజిద్, నారాయణ, మజర్, సోహెల్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం గొప్ప జ్ఞానాన్ని ఇస్తుంది

● మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**మహేశ్వరం, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** ధ్యానం గొప్ప జ్ఞానాన్ని ఇస్తుందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ధ్యాన పిరమిడ్ మనకు అందుబాటులో ఉందని జీవ హింస చేయకుండా ధ్యానం చేసి మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం మహా ధ్యాన మహేశ్వర పిరమిడ్ ఆధ్వర్యంలో 11 రోజులపాటు ధ్యానం తో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ ధ్యానం కోసం దేశ విదేశాల నుంచి ప్రజలు తండోప తండాలుగా తరలి వస్తున్నారు అని తెలిపారు. ధ్యానుల వసతుల కోసం పిరమిడ్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్యాన మహా పిరమిడ్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి డైరెక్టర్ జోగు వీరయ్య గంప శీను అంజి శ్రీకాంత్ మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆర్థిక, ఆధ్యాత్మిక ఆధ్యుడు మన్మోహన్‌సింగ్

● ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద పార్టీ ముఖ్య నేతల సమక్షంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి కూనా శ్రీశైలం గౌడ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్1982 నుండి 1985 వరకు ఆర్బిఐ గవర్నర్, 1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా, 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక సంస్కరణలు రూపొందించారు. పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకాలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారని పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పథకమును పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని తెలిపారు.2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ మన్మోహన్ సింగ్ హయాంలో జరిగిందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల,అననుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు అని తెలిపారు. ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్, కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప,ఐలయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం, చౌదశ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, ఏమో సాగర్, గౌరీశెట్టి శివ, కృష్ణ యాదవ్, సుశాంత్, మధు, అరుణ్ గౌడ్, కే శంకర్, విజయ్ గుప్తా, తోకల శ్రీను, సంతోష్, వీరబాబు, బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి మరియు మైనార్టీ నాయకులు ఖాజా భాయ్, చాంద్ పాషా, షాకీర్, మక్బుల్ బాయ్, లాల్ మహమ్మద్, చోటు,తౌఫిక్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

● మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన గ్రామ అధ్యక్షులు జొన్నాడ రమేష్, ఉపాధ్యక్షులు బీర్ల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్నాడ రఘు, కత్తుల చిన్న రామచంద్రయ్య



**శంషాబాద్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** శంషాబాద్ మండలం, ముచింతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జొన్నాడ రమేష్ , ఉపాధ్యక్షులు బీర్ల కృష్ణ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించడం జరిగింది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దేశానికి ఎనలేని సేవలు అందించాడని గ్రామ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ప్రముఖ ఆర్థిక వేత్త,మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు, ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు, ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ మెంబర్ చిలకమర్రి నరసింహ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు ఆయన ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు దేశానికి అందించిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జె బాబూరావు, జేడీ రమేష్ , బి,వెంకటేష్, కే కృష్ణ, బి,నవీన్ కే భాస్కర్ , కె అనిల్ , పవన్ కళ్యాణ్ , పెంటయ్య, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా పత్రాజీ ధ్యాన మహాయాగం వేడుకలు




**మహేశ్వరం, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** అందిరికీ ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, జ్ఞానాన్ని పంచుతూ కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం అత్యంత వైభవంగా జరుగుతోంది. యాగంలో 7వ శుక్రవారం నిర్వహించిన యోగా, వేదపఠనం, సంగీత నాధ ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. యోగా నిపుణులు వెంకటేశ్ యోగా ఆసనాలు, ప్రాణాయణం, ముద్రలు గురించి ధ్యానులకు చక్కటి అవగాహన కల్పిస్తున్నారు. అలాగే చైతన్య, మాస్టర్ తేజాలు వేదపఠనం అద్భుతంగా నిర్వహించి ధ్యానులకు చక్కటి వేద జ్ఞానాన్ని అందిస్తున్నారు. మరోవైపు సంగీత నాధ ధ్యానం కార్యక్రమం ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్‌లో అద్భుతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహా యాగం 7వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు బ్రహ్మర్షి పత్రీజీ, స్వర్ణమాల పత్రీ వీడియా సందేశాలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో వసుదైక ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరం నాగేంద్ర పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా యువతకు అద్భుతమైన జ్ఞానం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ఎం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవరావు, పిఎస్ఎస్ఎం కృష్ణా జిల్లా అధ్యక్షులు రాజకుమారి, విజయనగరం జిల్లా పిరమిడ్ మాస్టర్లు తమ బృందాలతో కలిసి వచ్చి తమ సందేశాలు ఇచ్చారు. పత్రీజీ ధ్యాన మహా యాగం లో 7వరోజు డిసెంబర్ 27న థర్డ్ ఐ అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్‌లో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు ఎం. శ్రీధర్, ధ్వారకానాథ్, రామాచారి, స్వర్ణలత, అల్లాభక్షు, గీతాబాలనీ పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు. థర్డ్ ఐ అంటే ఏమీటి, ధ్యానం ద్వారా థర్డ్ ని ఎలా జాగృతం చేయాలి, థర్డ్ ఐ గావ్‌తో ఏమీటి ప్రయోజనాలు, అనే విషయాల గురించి చక్కగా వివరించి ధ్యానులకు అద్భుతమైన జ్ఞానాన్ని అందించారు.

## మాజీ మంత్రి హరీశ్ రావును కలిసిన బీఆర్ఎస్ సీనియర్ నేత



**చేవెళ్ల, డిసెంబర్ 27 ( నినాదం న్యూస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్‌గౌడ్ నగరంలోని కోకాపేట ఆయన నివాసంలో మర్యాదపూర్వకరంగా కలిసి తిరుపతి, అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ, నాయకులు, కార్యకర్తలను సమన్వయపరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగడుతూ.. ప్రజలకోసం నిరంతరాయంగా పోరాడాలని హరీశ్‌రావు సూచించినట్లు అంజన్‌గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే హరీశ్ రావును కలిసిన వారిలో గవర్నమెంట్ జూనియర్ కాలేజస్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కె.కృష్ణ కుమార్ తదితరులు ఉన్నారు.

## మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి



**అల్వాల్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** గొప్ప ఆర్థిక సంస్కరణల సారథి మన్మోహన్ సింగ్ గురువారము 9.51 నిమిషములకు చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు .మృదుభాషిగా, మచ్చలేని రాజ నీతిజ్ఞుడిగా పేరుపొందారు. ప్రధానిగా 2004 నుంచి 2014 వరకు రెండుసార్లు ప్రధానిగా కొనసాగారు అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ 134 డివిజన్ 135 కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు జయశంకర్ విగ్రహము దగ్గర జెసి ప్రాంగణం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, సంజీవ్ కుమార్, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు , సంతోష్ రెడ్డి భాస్కర్, సంతోష్ సాగర్, నజీర్ ,సాయికుమార్, కిట్టు, బాల మల్లేష్ ,వెంకటేష్ గౌడ్, శకుంతల నాయుడు, రమాదేవి, లక్ష్మి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**అల్వాల్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** అయ్యప్పమహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ ఆల్వాల్ ఎల్లమ్మ టెంపుల్ దగ్గర నరేష్ యాదవ్ ,శ్రీశైలం యాదవ్ , మల్లికార్జున్ యాదవ్, నాగి, కిరణ్, నరేష్, చింటూ సురేష్ యాదవ్ ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**మహేశ్వరం, డిసెంబర్ 27 (నినాదం న్యూస్)** కడ్తాల్ మండల కేంద్రంలో రాయి కంటి సాలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ తో కలిసి సాలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సాలమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు . తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జైపాల్ యాదవ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జోగు వీరయ్య నాయకులు మంగళపల్లి నరసింహ లాయక్ ఆలీ పాండు సురేష్ బిక్షపతి రాజు శ్రీకాంత్ జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్‌కు హాజరైన దూదు చౌహాన్



**మహేశ్వరం, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సభావత్ బూరి శ్రీను నాయక్ కుమారుడు సింధు - కళ్యాణ్ నాయక్ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, అమన గల్ వ్యవసాయ కమిటీ చైర్పర్సన్ యాట గీత నరసింహ ముదిరాజ్, టిపిసిసి కార్యవర్గ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, సీనియర్ నాయకులు లావడ్యా గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ హిరాలాల్ నాయక్, కేతావత్ తులసి రామ్ నాయక్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాము చౌహన్, మహేశ్వరం మండలం పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడ్తాల్ యూత్ అధ్యక్షులు వినోద్ నాయక్, ఎస్టి సెల్ చైర్మన్ ఆనంద్ నాయక్, కృష్ణ నాయక్, కడ్తాల్ మండలం జనసేన సీనియర్ నాయకులు సరియానాయక్, బాబూలాల్ నాయక్, నాయకులు సాయి నాయక్, రాజు నాయక్, తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా జనసేన అధ్యక్షులు రవి నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం న్యూస్) :** బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ లోని రెండు వేర్వేరు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ కు పొలవేణి గట్టుబాబు, మాడిషెట్టి అశోక్, అహల్య అనే ముగ్గురు క్షతగాత్రులను శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఆయా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆస్పత్రి వైద్యులను కోరారు. ఎమ్మెల్యే డాక్టర్



కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో మంగ అనే మహిళ

మరణించడంతో పాటు ఆ కుటుంబానికి చెందిన మరో ముగ్గురు తీవ్రంగా గాయపడటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ శుభకార్యానికి వేములవాడకు వెళ్లి తిరుగు ప్రయాణంలో వెంకట్రావుపల్లి వద్ద ప్రమాదానికి గురి కావడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. మంగ మృతికి ఎమ్మెల్యే సంతాపం తెలపడమే కాకుండా క్షతగాత్రులు వెంటనే కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.
క్షతగాత్రులను పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గవ్వ రాజేందర్ రెడ్డి,అంతగిరి

## హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి

- జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి
- మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించిన శేఖర్ రావు
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం న్యూస్) :** ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ,బోతు మండలాలలో ఉన్న పట్టు బద్రులను కలిసిమద్దతు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పట్టభద్రులతో మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు సంరక్షణ చట్టం అవసరం ఉందని దీనికోసం 2018 లోనే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రైవేట్ బిల్లు పెట్టించామని తదనంతరం వచ్చిన గవర్నమెంట్ దానిని పట్టించుకోక మరుగున పడేసిందని ప్రశ్నించే గొంతుకను మండలికి పంపిస్తే తిరిగి ప్రైవేటు బిల్లు కై కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములుకై కృషి చేస్తానని అన్నారు.పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు.జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు.22 సంవత్సరాలుగా ప్రజా సమస్యల కొరకు ప్రజాసేవకై పని చేస్తున్నానని అన్నారు.పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ట్రస్మ అధ్యక్షులు పురుషోత్తం ప్రైవేట్ పాఠశాలల యజమానులు అనిల్, ప్రశాంత్, వెంకటరెడ్డి, గణేష్ ,రాకేష్, ధర్మన్న అనురాగ్ రెడ్డి, కపిల్ రెడ్డి, శైలజా రెడ్డి, ట్రస్మా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
# సేవలు మరువలేనివి



**వెల్గటూర్, డిసెంబర్27 (నినాదం న్యూస్) :** భారత దేశ భవిష్యత్తు కోసం దూరదృష్టితో కూడిన ఆర్థిక,సామాజిక విధానాలతో దేశాన్ని పునర్నిర్మించిన గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్, ఆయన మరణం యావత్ దేశానికి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపత్రి శైలేందర్ రెడ్డి అన్నారు.మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని,గొప్ప రాజనీతిజ్ఞుడు,ఆర్థిక మంత్రిగా ఎల్పీజీ సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ దేనిని,ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,సమాచార హక్కు చట్టం,విద్యా హక్కు చట్టం లాంటి ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు.మృదుస్వభావి వివాదారహితుడని,ఆయన మరణంతో ఒక శకం ముగిసిందని.. ఆయన చేసిన సేవలు స్మరిస్తూ.. నివాళులు అర్పించారు.కార్యక్రమంలో నాయకులు మెరుగు మురళి,పూదరి రమేష్,గంద్ర శ్రీకాంత్ రావ్,బందేల ఉదయ్,రంగు తిరుపతి,వెంకటేష్,అజయ్,వేణు,శ్రీనివాస్,లింగయ్య,సత్యం,జనార్ధన్, తిరుమల్,నర్సయ్య,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరిశెట్టి భవాని చూపు సజీవం

- నేత్ర దానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు
- కుటుంబ సభ్యులను అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు
- నేత్రాలను సేకరించిన ఎల్‌వీపీ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణం గాంధీ నగర్ నివాసి అయిన గౌరీశెట్టి భవాని గుండె పోటుతో గురువారం మృతిచెందగా జమ్మికుంట కు చెందిన కాసం నగేష్ సమాచారం మేరకు గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్, రావి కంటి రాజేందర్ యోగ గురువు నరహరి నేత్రదానంపై మృతురాలి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా కుటుంబసభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ రాజేంద్ర ప్రసాద్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది. తాను మృతి చెందిన ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త గౌరీశెట్టి శ్రీనివాస్, కూతురు సంయుక్త సహకరించిన వంగల రమేష్ , గర్రెపల్లి వెంకటేశ్వర్లు ,కాసం నగేష్, రావి కంటి రాజేందర్ కు బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి,
# కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- ఆర్థిక వేత్తగా అనేక సేవలు అభినందనీయం
- తెలంగాణ ఏర్పాటు విషయంలో మన్మోహన్‌సింగ్ కీలకపాత్ర
- నియోజకవర్గం ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం తెలుపుతూ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ చేసిన కృషి రాష్ట్ర ప్రజల మదిలో ఉంటుందని,దేశానికి ఆర్థిక క్రమశిక్షణ నేర్పిన గొప్ప వ్యక్తి అని,అలాంటి వ్యక్తి మరణం దేశ ప్రజలకు తీరని లోటు అని అన్నారు.ప్రధానిగా ఉన్న సమయంలో సగటు పేదవాడికి కావలసిన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆ విధంగా పథకాలను రూపొందించారని అన్నారు.

# జమ్మికుంటలో పోలీసుల విస్తృత తనిఖీలు

- నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి
- హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్



**జమ్మికుంట, డిసెంబర్ 27(నినాదం న్యూస్) :** మరికొద్ది రోజులలో నూతన సంవత్సరం రానున్న సందర్భంగా ముందస్తుగా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎలాంటి అసాంఘిక చర్యలు జరగకుండా ఉండేందుకు విస్తృత తనిఖీలను పోలీసులు నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం జమ్మికుంటకు వచ్చిన హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని ప్రజలందరూ కూడా నూతన సంవత్సర వేడుకలను ఇంటి వద్దనే ఘనంగా నిర్వహించుకోవాలని, ఎలాంటి ఈవెంట్లు కానీ రోడ్లమీద కేకులు కట్ చేయడం లాంటివి కానీ చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి కుటుంబ సభ్యుల మధ్య న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునేలా చూడాలని ఆయన కోరారు.



**అవాంఛనీయ ఘటనలు జరిగితే సహించేది లేదు.**
**పట్టణ సిఐ వరగంటి రవి.**
శుక్రవారం పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలోని రైల్వే స్టేషన్ బస్ స్టాండ్ తో పాటు వివిధ పాన్ షాపులను సిఐ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా పట్టణ, మండల ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, డిసెంబర్ 31 రోజున అలాగే జనవరి 1న జరిగే నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో కలిపి నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 31 వ రోజు రోడ్ల పైన ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన కేసులు నమోదు చేస్తామని ఇందులో ఎవరికి మినహాయింపు లేదని ఆయన తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా చేసుకోవాలని రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ కేకులు కట్ చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్సై తోట తిరుపతి ఇల్లంతకుంట ఎస్సై రాజకుమార్ తో పాటు జమ్మికుంట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం న్యూస్) :** మాజీ ప్రధాని లిమన్మోహన్ సింగ్ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించిన కాంగ్రెస్ శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం మృతి చెందిన విషయం బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రోజు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా వాణిజ్య మంత్రిగా ఆర్థిక సలహాదారుగా మన దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన నాయకులు మన్మోహన్ సింగ్ రెండుసార్లు మన దేశానికి ప్రధానమంత్రిగా చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందని సమాచార హక్కు చట్టం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టినటువంటి మహోన్నతమైన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య



భూమిక ను పోషించిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ నేడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అని ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య గూడెం సారంగపాణి నాయకులు ముద్దమల్ల రవి ఎండి సజ్జు పాతకాల అనిల్ లింగారావు రాజేశ్వరరావు కౌన్సిలర్లు దిద్ది రాము రావికంటి రాజు శ్రీపతి నరేష్ తోపాటు స్థానిక నేతలు సదానందం శ్రీకాంత్ బుర్ర కుమార్ పిడుగు భాగ్య స్వప్న ఎండి నయుం రమేష్ పాతకాల రమేష్ అనిల్ పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థికవేత్త, నవభారత రూపశిల్పి

- మన్మోహన్ సింగ్ సేవలు ప్రజలు ఎప్పటికీ మరువలేరు
- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం న్యూస్) :** భారతదేశం ముద్దు బిడ్డను కోల్పోయిందని, మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక సంస్కర్త, ప్రజా నాయకుడు. నవ భారత రూపశిల్పి, లెజెండ్ అని, మన్మోహన్ సింగ్ చేసిన సేవలను దేశం ఎన్నటికీ మరువదన్నారు. శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ,విద్యను, పరిపాలనను సమానంగా అందించిన అరుదైన రాజకీయ నాయ కుల్లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఒకరని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలకపాత్ర పోషించారని, దేశానికి ఆయన చేసిన సేవ, ఆయన రాజకీయం జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండి పోతాయని పేర్కొన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అని, భరత మాత ముద్దుబిడ్డల్లో ఒకరైన మన్మోహన్ కు మనస్ఫూర్తిగా నివాళుల ర్పిస్తున్నానని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ జేస్తున్నానని తెలిపారు. మన్మోహన్ సింగ్



ప్రధానిగానే కాకుండా ఆర్థిక మంత్రిగా, ఎన్నో ఉన్నతమైన పదవుల్లో అత్యుత్తమంగా పనిచేశారని గుర్తు చేశారు.దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్రవేశారని, పార్లమెంట్ లో ఆయన ప్రసంగాలు గొప్పగా ఉండేవని,. ప్రధానిగా దేశ ప్రజల జీవితాలు మెరుగుపరిచేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. జ్ఞానం, సమగ్రతతో మన్మోహన్ సింగ్ దేశాన్ని ముందుకు నడిపించిన గొప్ప నేత అని పేర్కొన్నారు. దేశం దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిని కోల్పోయిందని,. మన్మోహన్ పటిష్టమైన ఆర్థిక విధానాలు దేశంలో పేదరికాన్ని తగ్గించాయని తెలిపారు. అదేవిధంగా మన్మోహన్ సింగ్ 1991 నుంచి 2024 వరకు సుదీర్ఘకాలం రాజ్యసభ సభ్యుడిగా కాలం పని చేసిన నేతగా గుర్తింపు సాధించారని తెలిపారు. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని రాజేందర్ రావు పేర్కొన్నారు.

## నేటి మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశం విజయవంతం చేయాలి

- రామంచ భరత్

**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం న్యూస్) :** కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో నేడు నిర్వహించే మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ రామంచ భరత్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా మాదిగ కళా నాయకులకు మాదిగ దండోరా ఉద్యమ వందనాలు తెలియజేశారు.ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి సోమన్న నేతృత్వంలో జనవరి 3వ తారీకు నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమంలో



భాగంగా శనివారం 10:30 గంటలకు కరీంనగర్ జిల్లా కళా నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందనీ కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలు అన్ని మండలాలు అన్ని గ్రామాల కవులు, రచయితలు గాయకులు, పురుషులు, మహిళా డప్పు కళా బృందాలు, మాదిగ ఉపకులాల వృత్తి కళాకారులు, కళా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఒల్లాల వాణి , తెలంగాణ మాదిగ రచయితల వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, ప్రముఖ డప్పు వరల్డ్ గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు), ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్, జిల్లా కార్యవర్గంతో పాటు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పాల్గొననున్నారనీ ఆయన తెలిపారు.

## నాయీబ్రాహ్మణుల సమస్యలపై ఎమ్మెల్సీ కవితను కలిసిన గుంజపడుగు



**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం న్యూస్) :** నాయీబ్రాహ్మణులు ఈ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే విధంగా ప్రయత్నం చెయ్యాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్ లో వారి నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, ఈరాష్ట్రంలో దేవాలయాలోని కళ్యాణ కట్టలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని, దేవాలయాలకు ప్రభుత్వం వేసే ఆలయ పాలకవర్గ కమిటీలలో విధిగా ఒక నాయీబ్రాహ్మణ సభ్యుడు ఉండే విధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**జమ్మికుంట, డిసెంబర్27 (నినాదం న్యూస్) :** భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు అన్నారు.. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ,రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రుల శాఖ సలహాదారుగా ,ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ,ప్రణాళిక సంఘం చైర్మన్ గా ఆర్బిఐ గవర్నర్ వివిధ హోదాలలో పనిచేసిన మన్మోహన్ సింగ్ మృతి చెందడం దేశానికి తీరని లోటు అన్నారు.. 1991 ,2004లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని తన నైపుణ్యం ,పనితీరుతో గట్టెక్కించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశారన్నారు విద్యాహక్కు చట్టం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టం ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయా అన్నారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టీచర్ల కోసం విద్యార్థుల ఆందోళన



**వెల్గటూర్, డిసెంబర్27 (నినాదం న్యూస్) :** విద్యాశాఖలో సమగ్ర శిక్ష ద్వారా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ సిబ్బంది తమ రెగ్యులరైజేషన్ కోరుతూ గత 18 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు.దీంతో విద్యాబోధన కుంటు పడకుండా ఉండేందుకు జిల్లా విద్యాశాఖ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా మండలంలోని పలువురు మహిళా ఉపాధ్యాయులకు కేజీబీవీ విధులు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు ఇన్చార్జి ప్రత్యేక అధికారిగా గొడిసెల పేట బీసీ కాలనీలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సుశీలను నియమిం చారు. ఆమె శుక్రవారం పాఠశాలకు వెళ్ళారు.ఆమె రాకతో ఒక్కసారిగా విద్యార్థులు నిరసనకు దిగారు.పాఠశాల ఆవరణలో బైఠాయించి మా టీచర్లు మాకే కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఆమెను పాఠశాల లోపలికి రానివ్వకుండా అడ్డుకున్నారు.దీంతో చేసేది ఏమి లేక ఇన్చార్జి ప్రత్యేక అధికారిగా నియమితులైన సుశీల వెను తిరిగి వెళ్లారు.ఈ విషయాన్ని ప్రత్యేక అధికారిని దీప మండల విద్యాధికారి ప్రభాకర్ కు సమాచారం అందించారు.ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్ళారు.దీంతో జిల్లా విద్యాధికారి రాము పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి పరిస్థితిని సమీక్షించారు.

## వాసవి క్లబ్ నూతన కమిటీని ప్రకటించిన జిల్లా నాయకులు

- నూతన అధ్యక్షుడిగా అయితు రమేష్



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా నాయకులు ప్రకటించారు. వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా అయితు రమేష్ ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా గుడివాడ సతీష్ కోశాధికారిగా రేణి కుంట్ల రాజును ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ పాత కమిటీ డిసెంబర్ 31 న ముగుస్తుందని నూతన కమిటీ జనవరి 1 నుండి బాధ్యతలు స్వీకరిస్తారని వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ క్లబ్ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు.
**క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తాం..**వాసవి క్లబ్ అభివృద్ధి కొరకు క్లబ్ సభ్యుల సహకారంతో ముందుకు కొనసాగుతామని మాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. మా పై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన వాసవి క్లబ్ సభ్యులకు జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నూతన ఎన్నికైన అధ్యక్షుడు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ సతీష్ కోశాధికారి రేణి కుంట్ల రాజు ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ తరపున విస్తృత సేవలు అందిస్తామని మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకినపల్లి శ్రీనివాస్ వ్యాంసాని రమేష్ గందె ప్రవీణ్ గంప సురేందర్ గంగాధర్ మంచాల రాంబాబు రావికంటి నీలకంఠం తదితరులు ఉన్నారు.



# కీళ్ల నొప్పులు, వాపులు తగ్గాలంటే.. ఈ చిట్కాలను పాటించండి..!

చలికాలంలో సహజంగానే మన శరీరంలో రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. తగ్గిన ఉష్ణోగ్రత కారణంగా రక్త సరఫరా సరిగ్గా జరగదు. అందుకని శరీరం తనకు తాను వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో కీళ్ల వద్ద రక్త సరఫరా సరిగ్గా జరగదు. దీంతో వాపులు వచ్చి నొప్పి వస్తుంటుంది. అందుకనే ఆర్థరైటిస్ లేదా ఆస్టియోపోరోసిస్ సమస్య ఉన్నవారు చలికాలంలో తీవ్రంగా ఇబ్బంది పడుతుంటారు. ఇక ఈ సమస్యలు లేకున్నా కొందరికి చలికాలం వచ్చిందంటే చాలు.. వాపులు, నొప్పులు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. అయితే కింద చెప్పిన ఆరోగ్య చిట్కాలను పాటిస్తే చలికాలంలో వచ్చే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే కీళ్ల వాపులు కూడా తగ్గిపోతాయి. ఇక ఆ ఆరోగ్య చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆహారాలు..



క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాలను ఈ సీజన్‌లో తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. క్యాల్షియం మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. పాలు, పెరుగు, పాల ఉత్పత్తులు, చీజ్ వంటి వాటిల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. అయితే పాలు, పాల ఉత్పత్తులు పడని వారు, తీసుకోలేని వారు బాదంపాలు, సోయా పాలు, తృణ ధాన్యాలు, పప్పు దినుసులు, ఉడకబెట్టిన శనగలు, సోయాబీన్స్, చియా సీడ్స్, రాజ్మా గింజలు, పెసలు, నువ్వులు వంటి ఆహారాలను తీసుకోవచ్చు. వీటిల్లోనూ క్యాల్షియం సమృద్ధిగానే ఉంటుంది. ఇవి ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతాయి.

### ఆకుకూరలు..

ఈ సీజన్‌లో ఆకుకూరలను అధికంగా తీసుకోవడం వల్ల కూడా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే క్యాల్షియం అధికంగా ఉండే కూరగాయలను సైతం తీసుకోవచ్చు. ముఖ్యంగా కేల్, బ్రోకలీ, బెండకాయలు, పాలకూర, మొలకలు, బీన్స్ వంటి ఆహారాలను తీసుకోవడం ద్వారా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో చలికాలంలో వచ్చే కీళ్ల నొప్పుల నుంచి బయట పడవచ్చు. అదేవిధంగా పలు రకాల యోగాసనాలను వేయడం వల్ల కూడా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. యోగా గురువుల వద్ద ఆసనాలు నేర్చుకుని వేస్తే మందులు, ఆహారంతో పనిలేకుండా కీళ్ల నొప్పుల నుంచి బయట పడవచ్చు.



### ట్యాబ్లెట్లు..



ఇక డాక్టర్ల సలహాల మేరకు విటమిన్ డి, క్యాల్షియం సప్లిమెంట్లను వాడవచ్చు. రెండింటినీ కలిపి వాడడం వల్ల విటమిన్ డి మన శరీరంలోని క్యాల్షియంను అధికంగా శోషించుకునేలా చేస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే ఎముకల దృఢత్వానికి మెగ్నిషియం, జింక్, కాపర్, మాంగనీస్, బోరాన్ వంటి పోషకాలు కూడా అవసరం అవుతాయి. అందుకని మల్టి విటమిన్ ట్యాబ్లెట్లను కూడా డాక్టర్ సలహా మేరకు వాడుకోవచ్చు. అలాగే కాస్తంత శారీరక శ్రమ చేయడం వల్ల కీళ్లలో కదలిక ఏర్పడుతుంది. దీంతో ఆ భాగంలో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు తేలికపాటి వాకింగ్ చేస్తే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇలా పలు రకాల చిట్కాలను పాటించడం వల్ల చలికాలంలో వచ్చే ఆర్థరైటిస్ నొప్పులను తగ్గించుకోవచ్చు.


## అవని

## రోజూ లంచ్‌లో ఈ ఫుడ్‌ను తింటున్నారా..

# అయితే జాగ్రత్త..!



రోజూ మనం ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ చేస్తుంటాం. అయితే బ్రేక్‌ఫాస్ట్, లంచ్‌ను కాస్త ఎక్కువగానే తింటుంటాం. దీంతోపాటు చాలా సందర్భాల్లో ఈ ఆహారాలతోపాటు జంక్ ఫుడ్‌ను కూడా తింటుంటాం. అయితే ఇలా తినడం ఆరోగ్యానికి అసలు మంచిది కాదని సైంటిస్టులు చెబుతున్నారు. చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్ లేదా మధ్యాహ్నం డిన్నర్‌లో రకరకాల జంక్ ఫుడ్‌లను తింటుంటారు. నూనె పదార్థాలు కూడా వాటిల్లో ఉంటాయి. అయితే ఇలా తినడం వల్ల బరువు పెరిగిపోతారని వారు అంటున్నారు. ఈ మేరకు సైంటిస్టులు చేపట్టిన తాజా అధ్యయనాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా చాలా మంది మధ్యాహ్నం లంచ్ సమయంలో జంక్ ఫుడ్‌ను అధికంగా తింటున్నారని తేలింది.



చేయడం లేదు. దీంతో మధ్యాహ్నం చేస్తున్న లంచ్ కారణంగానే చాలా మంది అధికంగా బరువు పెరిగిపోతున్నారని సైంటిస్టులు చెబుతున్నారు. ఇక అధికంగా బరువు పెరిగిపోవడానికి పలు ఆహారాలు కారణమవుతున్నాయని వారు అంటున్నారు. ఉదయం హడావిడిలో చాలా మంది లంచ్ బాక్స్ పెట్టుకోరు. దీంతో మధ్యాహ్నం సమయంలో సమయం లేదనో, మరేదైనా కారణాల వల్లో చాలా మంది ఫాస్ట్ ఫుడ్‌ను తింటుంటారు. ఇది అసలు ఏమాత్రం మంచిది కాదు. ఎప్పుడో ఒకసారి అయితే ఓకే కానీ రోజూ మధ్యాహ్నం లంచ్‌లో భాగంగా ఫాస్ట్ ఫుడ్‌ను తింటే అది మన ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపిస్తుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. కనుక లంచ్‌లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.

**ఫాస్ట్ ఫుడ్..**

మధ్యాహ్నం లంచ్ సమయంలో జంక్ ఫుడ్‌ను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో చేరే క్యాలరీలు పెరిగిపోతాయి. కానీ అందుకు తగిన వ్యాయామం ఉంటే ఏమీ కాదు. అయితే నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది రోజూ గంటల తరబడి కంప్యూటర్ల ఎదుట కూర్చుంటున్నారు కానీ వ్యాయామం

**చాక్లెట్లు, బిస్కెట్లు..**



ఇక కొందరు లంచ్ చేయకుండా చాక్లెట్లు, బిస్కెట్లు వంటి వాటిని మధ్యాహ్నం టైమ్‌లో తింటుంటారు. వాస్తవంగా చెప్పాలంటే మధ్యాహ్నం అన్నం తిన్నా ఓకే కానీ ఇలా చాక్లెట్లు, బిస్కెట్లను తింటే శరరీంలో అనవసరంగా క్యాలరీలు చేరుతాయి. ఈ పదార్థాల్లో ఉండే మైదా పిండి, చక్కెర మన ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. మన బరువు పెరిగేలా చేస్తాయి. దీంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు కారణమవుతాయి. కనుక మధ్యాహ్నం సమయంలో వీటిని కూడా తినరాదు. అలాగే కొందరు లంచ్ లో భాగంగా సలాడ్స్ ను క్రీములతో తింటుంటారు. సలాడ్స్ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వాటిపై క్రీమ్ వేయడం వల్ల సలాడ్స్‌ను తిన్నా ఉపయోగం ఉండదు. పైగా క్రీములు మన ఆరోగ్యానికి హానికరం. కనుక క్రీము లేకుండా సలాడ్స్‌ను తింటే మేలు జరుగుతుంది.

**కూల్ డ్రింక్స్..**



మధ్యాహ్నం లంచ్‌లో భాగంగా కొందరు ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలను కాస్త ఎక్కువగానే తింటుంటారు. వాస్తవానికి ఇవి కూడా మన ఆరోగ్యానికి హాని చేస్తాయి. శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోయేలా చేస్తాయి. దీంతో గుండె పనితీరు దెబ్బ తింటుంది. హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కాబట్టి ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలకు సైతం దూరంగా ఉండాలి. అలాగే కొందరు లంచ్‌లో కూల్ డ్రింక్స్ లేదా పండ్ల రసాలను తాగుతుంటారు. ఇవి మన బరువును పెంచుతాయి కనుక వీటికి కూడా దూరంగా ఉండాలి. ఇలా పలు రకాల ఆహారాలను లంచ్‌లో తీసుకోవద్దు. దీంతో బరువు పెరగకుండా చూసుకోవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. ముఖ్యంగా గుండెకు హాని కలగకుండా ఉంటుంది.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

## మార్కెట్‌లో దుమ్ములేపుతున్న మైలేజ్ ఫ్రెండ్లీ కార్లు.. ది బెస్ట్ కార్లు ఇవే..!



సొంత కారు కొనుగోలు చేయడం అనేది భారతదేశంలోని ప్రతి మధ్య తరగతి ప్రజల కలగా ఉంటుంది. ఈ కలను నెరవేర్చుకోవడానికి వారు తమ పొదుపుతో పాటు వాహన రుణం తీసుకుని మరీ కారును కొనుగోలు చేస్తూ ఉంటారు. అయితే కారు కొనుగోలు అనేది సులభంగా అయినా దాని నిర్వహణ అనేది కష్టం కాకూడదని మైలేజ్ ఎక్కువనిచ్చే కార్లను ఎంచుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రూ.7 లక్షల కంటే తక్కువ ధరలో బెస్ట్ మైలేజ్ ఇచ్చే కార్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మారుతి సుజుకి మైలేజ్ పరంగా చాలా మంచి కారు. న్యూ జెనరేషన్ మారుతి సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. దీని మాన్యువల్ గేర్‌బాక్స్ వేరియంట్ 24.8 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ మోడల్ 25.75 కిలో మీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇది 1.2 లీటర్ త్రీ సిలిండర్ జెడ్ సిరీస్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు 5700 ఆర్‌పీఎం వద్ద 80.4 బీహెచ్‌పీ, 4300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మారుతి సుజుకి మైలేజ్ పరంగా చాలా మంచి కారు. న్యూ జెనరేషన్ మారుతి సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. దీని మాన్యువల్ గేర్‌బాక్స్ వేరియంట్ 24.8 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ మోడల్ 25.75 కిలో మీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇది 1.2 లీటర్ త్రీ సిలిండర్ జెడ్ సిరీస్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు 5700 ఆర్‌పీఎం వద్ద 80.4 బీహెచ్‌పీ, 4300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. హ్యుందాయ్ ఎక్స్‌టర్‌లో 12 కలర్ ఆప్షన్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారు ధర రూ. 5.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఈ కారు మాన్యువల్ పెట్రోల్ వేరియంట్ 19.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 19.2 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. టాటా టియాగో కారు ధర రూ. 5 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో 6 కలర్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారు మాన్యువల్ వేరియంట్ 20.09 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 19 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇందులో 1.2-లీటర్ ఇంజన్ ఉంది. ఈ కారు 6000 ఆర్‌పీఎం వద్ద 84.8 బీహెచ్‌పీ, 3300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ నాలుగు వేరియంట్లు, 9 రంగు ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ధర రూ. 5.54 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ మాన్యువల్ వేరియంట్ 23.56 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 24.43 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. రెనాల్ట్ క్విడ్ ధర రూ. 4.69 లక్షలు (ఎక్స్-షోరూమ్) వద్ద ప్రారంభమవుతోంది. ఇందులో 6 కలర్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారులో 1.0-లీటర్ ఇంజన్ ఉంటుంది. ఈ కారు ఆటోమేటిక్ వేరియంట్ 22.3 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే మాన్యువల్ వేరియంట్ 21.46 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.

# రూ.79 వేలు దాటిన బంగారం..

## అదే బాటలో వెండి..!



అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతోపాటు జ్యువెల్లరీ వ్యాపారుల నుంచి కొనుగోళ్లకు మద్దతు లభించడం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం, మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్లకు బంగారం స్వర్గధామంగా కనిపిస్తున్నది. దీంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పెరిగిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.350 పుంజుకుని రూ.79,200లకు చేరుకున్నది. గురువారం తులం బంగారం ధర 78,850 వద్ద స్థిర పడింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.350 పెరిగి రూ.78,800 పలికింది. ఇక వరుసగా నాలుగో సెషన్‌లో శుక్రవారం కిలో వెండి ధర రూ.900 వృద్ధి చెంది రూ.91,700లకు చేరుకున్నది. నాలుగు సెషన్లలో కిలో వెండి ధర రూ.3,550 వృద్ధి చెందింది. నెలాఖరులో బ్యాంకర్లు, దిగుమతి దారుల నుంచి డిమాండ్ పెరిగిపోవడంతో డాలర్‌పై రూపాయి విలువ భారీగా పతనమైంది. శుక్రవారం ఫారెక్స్ మార్కెట్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ దాదాపు రెండేండ్ల రూ.85.80లకు పతనమైంది. తిరిగి ఆర్బీఐ జోక్యంతో ట్రేడింగ్ ముగిసే సమయానికి 23 పైసల నష్టంతో రూ.85.50 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్ ఫిబ్రవరి డెలివరీ ధర రూ.56 క్షీణించి రూ.76,771లకు చేరుకున్నది. మార్చి డెలివరీ సిల్వర్ కాంట్రాక్ట్స్ కిలో ధర రూ.27 పతనమై రూ.89,609లకు చేరుకున్నది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ గోల్డ్ ధర 13.70 డాలర్లు పడిపోయి 2,640.20 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.74 శాతం పతనంతో 30.17 డాలర్లకు చేరుకుంది.

## ఆర్బీఐ గుడ్‌న్యూస్.. థర్డ్ పార్టీ యాప్స్‌తో చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్!




ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ హోల్డర్‌లను థర్డ్ పార్టీ మొబైల్ అప్లికేషన్‌ల ద్వారా చెల్లింపులు చేయడానికి, స్వీకరించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం అనుమతి ఇచ్చింది. థర్డ్-పార్టీ అప్లికేషన్‌లపై పూర్తికి లోబడి ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల నుండి చెల్లింపులను ప్రారంభించాలని నిర్ణయించినట్లు సెంట్రల్ బ్యాంక్ సర్క్యులర్‌లో తెలిపింది.. యూపీఐ లావాదేవీల విషయంలో భారత్ దూసుకుపోతోంది. రోజురోజుకు యూపీఐ చెల్లింపు వ్యవస్థ మరింత మెరుగు పడుతోంది. ఈ యూపీఐ చెల్లింపుల విధానంలో ఆర్బీఐ కీలక మార్పులు చేసింది. ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ అందిస్తున్న కంపెనీల వాలెట్లలో ఉన్న మొత్తాన్ని ఇక నుంచి థర్డ్ పార్టీ మొబైల్ అప్లికేషన్లను వినియోగించి చెల్లింపులు చేసుకునే విధానం మార్పులు చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆర్బీఐ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కేవైసీ చేసుకున్న వినియోగదారులు ఈ థర్డ్ పార్టీ యాప్స్ నుంచి లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది. సాధారణంగా కొంత డబ్బును ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల్లో ముందుగా డిపాజిట్ చేయవచ్చు. వాటిని వాలెట్లు లేదా ప్రీపెయిడ్ కార్డులు అని పిలుస్తారు. మీరు వాటి ద్వారా ఆన్‌లైన్ లావాదేవీలకు చెల్లింపులు చేయవచ్చు. మీ బ్యాంక్ ఖాతాతో సంబంధం లేకుండా డబ్బును ఖర్చు చేసుకునే వెలుసుబాటు ఉంటుంది. ప్రస్తుతానికి, ఈ చెల్లింపులను పీపీఐ ప్రొవైడర్ నుండి యూపీఐ ద్వారా చేయవచ్చు. ఇప్పటి నుండి ఈ పీపీఐలను ఏదైనా యూపీఐ యాప్‌కి లింక్ చేసుకుని లావాదేవీలు జరుపుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది.

## పెరుగుతున్న యూపీఐ పేమెంట్లు.. రోజు వారీ పరిమితి తెలిస్తే షాక్




భారతదేశంలో నోట్ల రద్దు తర్వాత ఆన్‌లైన్ చెల్లింపులు బాగా పెరిగాయి. ముఖ్యంగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన యూపీఐ చెల్లింపులు బాగా పెరిగాయి. యూపీఐ అనేది భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన చెల్లింపు పద్ధతుల్లో ఒకటిగా మారింది. యూపీఐ ద్వారా కొనుగోలుదారుల బ్యాంకు ఖాతాల నుంచి వ్యాపారులు, వ్యక్తులకు రియల్‌టైమ్ చెల్లింపులను అనుమతిస్తుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన యూపీఐ చెల్లింపుల సాధారణ పరిమితిని ఒక్కో లావాదేవీకి రూ.1,00,000గా నిర్ణయించింది . అయితే అన్ని బ్యాంకులు వినియోగదారులను ఈ స్థాయి వరకు లావాదేవీలు నిర్వహించడానికి అనుమతించవు. యూపీఐ నెట్‌వర్క్‌లోని వివిధ బ్యాంకులు రోజువారీ, వార, నెలవారీ చెల్లింపుల కోసం వారి సొంత లావాదేవీ పరిమితులను కలిగి ఉన్నాయి. నూతన వినియోగదారుల కోసం, మొదటి 24 గంటల వరకు రోజువారీ లావాదేవీ పరిమితి రూ.5,000గా ఉంది. వివిధ బ్యాంకుల ద్వారా రోజువారీ యూపీఐ చెల్లింపు పరిమితుల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

**రోజువారీ యూపీఐ చెల్లింపు పరిమితులు ఇలా**

ఆంధ్రా బ్యాంక్ పరిమితిని రోజుకు రూ.1,00,000, అలహాబాద్ బ్యాంక్ రూ.1,00,000, అలహాబాద్ యూపీ గ్రామీణ బ్యాంక్ రూ.40,000, ఐసీఐసీఐ రూ.1,00,000, పీఎన్‌బీ రూ.1,00,000, హెచ్‌డీఎఫ్‌సీ రూ.1,00,000, యాక్సిస్ బ్యాంక్ రూ.1,00,000, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.1,00,000గా ఉంది. యూపీఐ లావాదేవాలు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలు, మౌలిక సదుపాయాలు, కస్టమర్ బేస్ ఆధారంగా పరిమితులు బ్యాంకు నుంచి బ్యాంకుకు మారుతూ ఉంటాయి. కొన్ని బ్యాంకులు మోసాలు లేదా సాంకేతిక సమస్యలను తగ్గించడానికి తక్కువ పరిమితులను ఏర్పాటు చేసుకుంటాయి. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆసుపత్రులు, విద్యా సంస్థల వంటి నిర్దిష్ట చెల్లింపుల కోసం ప్రతి లావాదేవీకి రూ.5 లక్షల పరిమితిని పెంచింది. బ్యాంకులు కలిగి ఉన్న ఖాతా రకం లేదా లావాదేవీ చరిత్ర ఆధారంగా వివిధ పరిమితులను విధించవచ్చు. ప్రీమియం ఖాతాదారులు లేదా బ్యాంక్‌తో దీర్ఘకాలిక సంబంధం ఉన్నవారు సాధారణ లేదా కొత్త కస్టమర్‌లతో పోలిస్తే అధిక పరిమితులను కలిగి ఉండవచ్చు.అలాగే యూపీఐ సిస్టమ్ సాంకేతిక సామర్థ్యాలు, కార్యాచరణ బ్యాండ్‌విడ్త్ కూడా లావాదేవీ పరిమితులను నిర్దేశించవచ్చు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### -గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్

**సుల్తానాబాద్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):**



భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడి గా, వాణిజ్య మంత్రులశాఖసలహాదారుగా,ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా ఆర్బి ఐ గవర్నర్ వివిధ హోదాలలో పనిచేసిన మన్మోహన్ సింగ్, చనిపోవడం దేశానికి తీరని లోటు అని సుల్తానాబాద్ గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్ అన్నారు.శుక్రవారం సుల్తానాబాద్మండలకేంద్రంలోనిగోదావరి అర్బన్ బ్యాంక్ లో మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ని వాళులర్పించారు.అనంతరంఆయన మాట్లాడు తూ 1991,2004లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని తన నైపుణ్యం,పనితీరుతో గట్టెక్కించార న్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశార న్నారు.ఈ కార్యక్రమంలోబ్యాంక్సిబ్బంది ఏరుకొం డ తిరుపతి గౌడ్,గుండ రమేష్, వరలక్ష్మి,తేజస్వి ని,కుమారస్వామి,బ్యాంక్ డైరెక్టర్ రాజయ్య పాల్గొన్నారు.

## గర్రెపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సుల్తానాబాద్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):**



సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును డీ సీఎంఎస్ మాజీ డైరెక్టర్ కల్లెపల్లి జానీ,బీసీ యు వజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ మాదాసు వెంకన్న లు కోరారు.ఈ మేరకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఏడాది క్రితం తొ మ్మిది గ్రామపంచాయతీలకు కూడలిగా ఉన్న గర్రె పల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డి మాండ్ చేస్తూ చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్ష ను విజయరమణారావుసందర్శించి సంఘీ భావం తెలిపిన విషయాన్నిగుర్తు చేశారు. గర్రెపల్లిని మం డల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు.ఇందుకుసానుకూలం గా స్పందించినఎమ్మెల్యేతాను ఎన్నికలకు ముం దు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని గర్రెపల్లిని మం డలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ జూడో పోటీలకు ఎంపికైన గెల్లు సిద్దేశ్వర్

**సుల్తానాబాద్, డిసెంబర్ 27(నినాదం న్యూస్):**



రాష్ట్రస్థాయి సీఎం కప్ జూడో పోటీలకు సుల్తానా బాద్ కు చెందిన గెల్లు సిద్ధేశ్వర్ ఎంపికయ్యాడని పెద్దపల్లి జిల్లా జూడో ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపికైన గెల్లు సిద్దేశ్వర్ ను జిల్లా క్రీడా అధికారి సురేష్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,స్పోర్ట్స్ క్లబ్ ప్రెసిడెంట్ముత్యాల రవీందర్,దాసరి రమేష్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు బిట్రా శ్రీనివాస్, అంతటి శంకరయ్య, గుణపతి,కిషోర్,యూనిస్ పాషా, బాలసాని రాజ్ కుమార్,బైరగోని రవీందర్, దాసరి ప్రసాద్ ,రాష్ట్ర ఒలంపిక్ కార్యవర్గ సభ్యులు మహేందర్ సంపత్ కుమార్ ప్రణయ్ కే లో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ అథ్లెటిక్ కోచ్ పవన్ అజ్జు, ఇక్బాల్, మంద శ్రీనివాస్ గౌడ్ లు అభినందించారు.

## చదరంగం క్రీడాకారున్ని సన్మానించినఎమ్మెల్యే

**సుల్తానాబాద్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):**



సీఎం కప్పులో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలో ఎంపికైన ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తా టి పల్లి విశాల్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శుక్రవారం శివ పల్లి లోని ఆయన నివా సంలో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పోటీల నునిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో సింగిల్విండో మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్ గౌ డ్, ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కే శెట్టి రాఘవేంద్ర చదరంగం క్రీడాకారులు కేశెట్టి రిషి రా జ్, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో కన్నుల పండువగా అయ్యప్ప స్వామి శోభయాత్ర

### -మండల పూజ ఉత్సవంలో నృత్యాలు చేసిన దీక్షాపరులు

**మంథని టౌన్ డిసెంబర్ 27 (నినాదం న్యూస్)**



మంథని పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి శోభ యాత్రను దీక్షా పరులు, భక్తులు శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి దింతన తోం.. తోం.. అయ్యప్ప దింతన తోం.. తోం.. స్వామియే అయ్యప్ప.. శరణమప్ప అయ్య ప్ప.. అంటూ దీక్షా పరులు అయ్యప్ప స్వామి శోభ యాత్రను మంథని పుర వీధుల గుండా వైభవంగా నిర్వహించారు.స్థానిక అయ్యప్ప ఆలయంలో స్వామి వారికి ఉదయం అరట్టు మహోత్సవాన్ని ఘనంగానిర్వహించారు.మంథని గోదావరి నది తీరంలో ఉదయం స్వామి ఉత్సవ విగ్రహానికి దీక్ష పరులంతా చక్ర స్నానాన్ని కన్నుల పండువగాజరిపించారు.ఆనంతరం ప్రత్యేకంగా ఆలంకరించిన మండపంలో వివిధ రకాల పూలతో స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి ఎరుకలగూడెం,బస్టాండ్, అంబేద్కర్క్,గాంధీక్, పెంజేరుకట్టల మీదుగా ఆలయం వరకు స్వామి శోభయాత్రను దీక్షా పరులు, భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు.. డీజే సౌండ్లతో తో అయ్యప్ప స్వామి పాటలకు దీక్షా పరులు ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేస్తూ.. స్వామిని స్మరిస్తూ పాటలు పాడారు. అయ్యప్పస్వామి ప్రత్యేక రథ ఆలంకరణ,దీక్షా పరుల నృత్యాలు, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శోభయాత్రలో వెళ్తున్న స్వామి వారిని భక్తులు దర్శించుకోవడంతో పాటు కానుకలు,హారతులిస్తూ, కొబ్బరి కాయలు కొడుతూ, స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. శోభయామానంగా జరిగిన స్వామి వారి ఊరేగింపులో పూజారులు నాగేంద్రశర్మ, భద్రయ్య,దీక్షా పరులు ఒడ్నాల శ్రీనివాస్, ఎంఎస్.రెడ్డి,కంది కృష్ణారెడ్డిలతో పాటు పలువురు దీక్షా పరులు, ఆలయకమిటీసభ్యులు,భక్తులు పాల్గొన్నారు...

# ఈ పాపానికి బాధ్యులు ఎవరు ?

- తిలా పాపం తలా పిరికెడు !
- రోడ్డు ప్రమాదంలో ఐదు ఆవులు మృతి
- గంగాపురి సమీపంలో జరిగిన సంఘటన
- అందర్నీ కంటతడి పెట్టించిన వైనం
- ముక్కోటి దేవతా స్వరూపమే గోమాత
- గోవుల రక్షణకు చెర్యలేవి గోమాతను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- గోవులను వదులుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**మంథని టౌన్ డిసెంబర్ 27 (నినాదం న్యూస్ )**

ప్రత్యేక్ష దైవంగా పూజించపడే గోవుల సంరక్షణ విషయంలో ఇటు యజమానులు అటు ప్రభుత్వాలు నిర్లక్షంగా వ్యవహారిస్తుండడం గోవుల పాలిట శాపంగా మారింది. గురువారం ఉదయం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి సమీపంలో వాహనం ఢీకొనడంతో ఐదు ఆవులు మృతి చెందిన సంఘటన చూసిన వారందరికీ కంటతడి పెట్టించింది. హృదయాన్ని కలిసి వేసే ఈ సంఘటనకు గో యజమానులు, మున్సిపల్ పాలకులు, వాహనదారుడు ముగ్గురుని బాధ్యులుగా చేయాలని "తిలా పాపం తలాపిరికేడు" అన్న చందంగా ప్రజలు భావిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అయ్యో పాపం అనే వారే తప్పితే కఠిన చర్యలు తీసుకోవడంలో సంబంధిత శాఖలు ముందుకు వెళ్లకపోవడం గో యజమానుల ఆగడాలకు ఊతమిచ్చినట్లు అవుతుంది. సమీప ప్రాంతంలోని సీసీ కెమెరాలు పరిశీలించి ఈ ప్రమాదానికి కారణమైన వాహనదారున్ని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు మరొక్కసారి జరగకుండా ముఖ్యంగా మున్సిపల్ పాలకులు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గోమాతను ఎంతో పవిత్రంగా భావించే (పూజించే) మన దేశంలో గోవులకు ఈ దుస్థితి నెలకొనడం శోచనీయం. గోవులు రోడ్ల పైన అన్నమో రామచంద్రా అంటూ పడిగాపులు గాస్తుండడం అందరినీ కలిచి వేస్తుంది. గోవుల యజమానులు ఉదయం పాలు పితుక్కుని దర్జాగా బయటికి వదిలి పెడుతున్నారు. వాటి సంరక్షణ పై ఎలాంటి బాధ్యత తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. స్థానిక మున్సిపాలిటీ గ్రామపంచాయతీ వారు గోమాత యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. కొందరు మాత్రం గోవులను చేరదీసి వాటికి పౌష్టికాహారాన్ని అందిస్తుండడంతో అవి ఉదయాన్నే యజమాని ఇంటి నుండి సరాసరి వారి ఇంటి వద్దకు వచ్చి పుష్టిగా వారు పెట్టిన పదార్థాలలో ఆరగించి వెళుతున్నాయి. గోవులు ఘోషించిన నాడు మానవుని మనుగడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. నడిరోడ్లపై సంచరిస్తున్న గోవులను కొందరు దుర్మార్గులు వాటిని చంపుకో తినే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా గో వద కేంద్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గో సంరక్షణకై ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా అవి కింది స్థాయిలో అమలు కాకపోవడం స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి దర్పణం పడుతుంది. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు గో సంరక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టి, గోమాత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదు. ప్రతినిత్యం చట్ట సభల్లో ఎన్నో చట్టాలు తీసుకువస్తున్న కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు గోవుల సంరక్షణకై పగడ్బందీగా కట్టుతిట్టమైన చట్టాలు తీసుకువచ్చి గోవులను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎంపీకి పెద్దపల్లి ఏడాదికి గుర్తుకొచ్చిందా

- నీవల్ల బాగుపడ్డ ఒక్క దళితుడు నియోజకవర్గంలో లేడు
- వర్గీకరణను అడ్డుకోవడం నీతో అయ్యే పనికాదు
- దళితుల పేరు చెప్పుకోవడానికి అర్హతలేదు
- పెద్దపల్లి ఎంపి వంశీపై దళితనేత పల్లె ఫైర్



**పెద్దపల్లి,డిసెంబర్27(నినాదం న్యూస్):**

పెద్దపల్లి ఎంపి కి పెద్దపల్లి గుర్తు రావడానికి ఏడాది పట్టిందని,ఎంపీ గా గెలిచినప్పడి నుండి ఒక్కసారైనా పెద్దపల్లిలో సమావేశం ఏర్పాటు చేయలేదని మండి పడ్డారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పల్లె సదానందం మాట్లాడుతూ,దళితుల పేరు చెప్పుకొని పార్టీలు మారుతూ రాజకీయ పబ్బం గడుపుకునే పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశి కి భారత ప్రధాని నరేంద్రమోదీ,కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా, ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగను విమర్శించే స్థాయిలేదని భారతీయ జనతా పార్టీ దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆరోపించారు.మాదిగ రిజర్వేషన్లను అడ్డుకుంటామని ఎంపి గడ్డం వంశీ ప్రకటించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తమ వైఖరిని తెలియపరచాలని డిమాండ్ చేశారు. వంశీ తండ్రి వివేక్,తాత వెంకటస్వామి, ఇతర కుటుంబ సభ్యులు 40యేళ్ళుగా దళితుల పేరుతో రూ.కోట్లు సంపాదించుకున్నారని,వారి కుటుంబం వల్ల బాగుపడ్డ ఒక్క దళితుడిని చూపించాలని సవాల్ విసిరారు.తాత,తండ్రి సంపాదించిన ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చారని,అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ఫలాలను వంశీలాంటి పెత్తందారి కుటుంబాలే అనుభవిస్తున్నయని విమర్శించారు. మందకృష్ణ కాలిగోటికి కూడా సరిపోని వంశీ, మందకృష్ణ ఆశయంపై విషంకక్కడం విడ్డూరంగా ఉందని సదానందం మండిపడ్డారు.మరోసారి బిజెపిపై విమర్శలు చేసినా, వర్గీకరణ గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకోబోమని,నియోజకవర్గంలో తిరగకుండా చేసి మాదిగల సత్తా చూపిస్తామన్నారు.ప్రోటోకాల్ గురించి మాట్లాడుతున్న వంశీకి,స్వయాన తన సమావేశంలోనే దళిత మహిళ వ్యవసాయ మార్కెటి కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూపకు చేసిన అవమానంపై స్పందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కుఠీల రాజకీయాల్లోకి జిల్లా కలెక్టరుని లాగడం సిగ్గుచేటని, కలెక్టర్ కోయ శ్రీ.హర్ష రాజకీయాలతో సంబందం లేకుండా తనపని తాను చేసుకుపోతున్నాడని స్పష్టం చేశారు.అలాగే పెద్దపల్లి జిల్లాకు ఏ ఒక్కటైనా ప్రతిపాదన చేశావా అని సూటిగా ప్రశ్నించారు.సొంతపార్టీ నాయకులనే మెప్పించలేని నీవు ప్రజలను ఎలా మెప్పిస్తావని పల్లె సద్దనందం ఎద్దేవా చేశారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం తీరనిలోటు



**పెద్దపల్లి,డిసెంబర్ 27(నినాదం, న్యూస్):**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి,దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ, ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు.తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి.నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారనీ అన్నారు.ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్, నరసింహ రెడ్డి,సంతోష్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామికి మహా పుష్పాభిషేకం

**మంథని టౌన్ డిసెంబర్ 27 (నినాదం న్యూస్) :**

మంథని పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం మండల పూజసందర్భంగాస్వామివారికివైభవంగామహాపుష్పాభిషేకం నిర్వహించారు. వేదోక్తంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు.అనంతరం గోదావరి నది తీరంలో స్వామివారి ఉత్సవ విగ్రహానికి చక్ర స్నానం నిర్వహించారు. వేద పండితులు వొజ్జల గణేష్ శర్మ, మారుపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో ఆలయంలో మూలమూర్తికి వేదమంత్రోచ్చరణల మధ్య వివిధ రకాల పుష్పాలతో మహా పుష్పాభిషేకాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. భారీ ఎత్తున తీసుకోవచ్చిన వివిధ రకాల పుష్పాలతో ఆలయ ప్రాంగణాన్ని అందంగా ముస్తాబ్ చేశారు. భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, ఎంఎస్ రెడ్డి, జక్కుల చందు, గుండా రాజు, తంగళ్ళపల్లి జగదీష్, వొడ్నాల సహేందర్, రాచర్ల రమేష్, నార్ల భాస్కర్, రాజు, పాత సంతు, రామారావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు వాకర్స్ నివాళి

**సుల్తానాబాద్ డిసెంబర్ 27(నినాదం న్యూస్):**

మాజీ ప్రధాని ఆర్థిక శాస్త్రవేత్త మన్మోహన్ సింగ్ అ కాల మరణం పట్ల సుల్తానాబాద్ ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానం లో వాకర్స్ అసోసియేష న్ ఆధ్వర్యంలోశుక్రవారం ఘనంగా నివాళులర్పిం చారు. ఆయన మరణం దేశానికి తెలియనిలోట ని సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ రెండు ని మిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షు డు బైరగొని రవీందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మం ద శ్రీనివాస్ గౌడ్,సభ్యులు మాజీ సర్పంచ్ ఐల ర మేష్,కందుకూరి ప్రకాష్ రావు,కొమురవెల్లి భాస్క ర్,కామణి శ్రీకాంత్,చొప్పరి సుమన్ కొలిపాక ర వీందర్,మల్లేషన్న,ఉల్లెంగుల శ్రీనివాస్,నిట్టూరి శ్రీ నివాస్,కందునూరి కుమార్,ఓల్లాల రాజు,పల్ల



శ్రీనివాస్,పెగడ పరుశురాం,ఎల్లయ్య,ప్రభాకర్, స్వామి,మహేందర్, తదితరులున్నారు.


## సిపిఐ న్యూడెమోక్రసీ యతీంద్రకుమార్ వర్గంలో ఎస్వీ ముఠా చేరిక



**8ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్ 27, (నినాదం న్యూస్):**

తేదీ 26:12:2024 నాడు 8ఇంక్లైన్ కాలనీలో సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 28 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగే సదస్సు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే విశ్వనాథ్ హాజరై మాట్లాడుతూ 2013లో ఆంధ్ర మెజారిటీ రివిజనిస్టు కమిటీ నుండి 60 శాతం డెలిగేషను, మైనారిటీ సెక్షన్ కు 40 శాతం డెలిగేషన్. ఇవ్వాలని చేసిన మైనారిటీ కేంద్రకమిటీ సభ్యులు చేసిన ప్రతిపాదనను మెజారిటీ కేంద్ర కమిటీ (సీసీ) తిరస్కరించింది. కేంద్ర మహాసభలో అందరూ ఐక్యంగా పాల్గొనాలని కేంద్రకమిటీ తీర్మానించింది. ఈ తీర్మానాన్ని ఆంధ్ర మెజారిటీ రివిజనిస్టు కమిటీ, మెజారిటీ కేంద్రకమిటీ అమలు చేయలేదు. పార్టీ చీలికకు పూనుకున్నది. అటు తర్వాతనే కామ్రేడ్ చంద్రం, టాన్యా 2014 సెప్టెంబరులో ప్రత్యేక మహాసభ జరిగింది 2004. -నిబంధనావళిని ఏకగ్రీవంగా ఆమోదించుకున్నది. రాజకీయ తీర్మానాన్ని, రాజకీయ ఉద్యమ నిర్మాణ సమీక్షను ఏకగ్రీవంగా ఆమోదించుకున్నది.2024 మార్చి మొదటి వారంలో పార్టీ నుండి బహిష్కరించబడిన బ్రహ్మయ్య మరణించాడు. దీనిని సాకుగా తీసుకుని ఏ రోజూ కమిటీలలో చర్చ జరపకుండానే జనరల్ సెక్రెటరీ అక్రమంగా ఆస్తులు సంపాదించుకుంటున్నాడని తప్పుడు ఆరోపణలతో సాధినేని వెంకటేశ్వరరావు (ఎస్వీ), చిట్టిపాటి వెంకటేశ్వర్లు ముఠా పార్టీనుండి విడిపోయారు. కేంద్రకమిటీ మెజారిటీని కాదని ముఠాగా వెళ్లిపోయారు. తమకే మెజారిటీ సభ్యత్వాలు, పార్టీ సభ్యుల మద్దతు ఉన్నట్లు అబద్దపు ప్రచారాలు చేసుకున్నారు. పార్టీ కేంద్రకమిటీకి చెందిన ఆఫీసును తమవేనని కబ్జాలోకి తీసుకున్నారు. ఎస్వీ ముఠా ఎన్ని ప్రచారాలు చేసుకుంటున్నప్పటికీ వారిది కేవలం ఒక ముఠా మాత్రమే. దీనికి సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ చంద్రన్న నాయకత్వంలో వున్న పార్టీ నుండి ఎస్వీ ముఠా చీలినట్లు కాదు. ఇది కేవలం ఒక ముఠాగా బయటకు వెళ్ళడం మాత్రమే. ఈ ముఠా నిన్నటి దాకా. 2014 కార్యక్రమానికి, పంథాకూ, 2022 మహాసభ రాజకీయ తీర్మాణానికీ, నాలుగు పార్టీల ఐక్యతా తీర్మాణానికి గుడ్బై చెప్పింది. 2013-14 లో వైకె వర్గం అంగీకరించిన పంథా, కార్యక్రమాలకు నేడు తిలోదకాలు యిచ్చింది. తిలోదకాలు ఇచ్చిన వైకె వర్గంలో ఎస్వీ ముఠా నేడు చేరిపోతున్నది. ఆ విధంగా వైకె వర్గం ఎస్వీ ముఠాలు రెండూ ఒక పార్టీగా ఏర్పడుతున్నట్లు చెప్పుకుంటున్నాయి.కాఎం చంద్రపుల్లారెడ్డి (సి.పి.) రూపొందించిన ప్రతిఘటనా పంథాకూ, గోదావరిలోయ ప్రతిఘటనోద్యమానికి చేస్తున్న పంథాకూ, కార్యక్రమానికీ వ్యతిరేకంగా వీరిరువురి 'ఐక్యత' జరుగుతున్నది. అందువల్ల ఇది రెండు న్యూడెమోక్రసీల ఐక్యతకాదని గుర్తించి, తిరస్కరించాల్సిందిగా న్యూడెమోక్రసీ సంస్థలకు చెందిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు, సానుభూతిపరులకు సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పిలుపునిస్తున్నది. లికొత్తగూడెంలో జరిగే సదస్సుకు ముఖ్య వ్యక్తిగా న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ అశోక్ ఘాయల్ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ బి భాస్కర్ కే విశ్వనాథ్. మొగిలి ప్రతాపరెడ్డి పి.వరదయ్య పాల్గొని ప్రసంగిస్తారులి ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిస్తున్నాం. జిల్లా నాయకులు ఎల్.బీమయ్య న్యూడెమోక్రసీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి దాముక లచ్చన్న, జి .శ్రీనివాస్ శ్రీహరి. వీ.నిర్మల. బుచ్చమ్మ. రాజేందర్. బాదే.లక్ష్మి. రాజ్ కుమార్, హరీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 27(నినాదం న్యూస్):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ రూరల్ పోలీస్ పరిధి లోని బోరిగాన్ గ్రామ శివారు లోని చెట్ల పొదలలో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు కాగజ్నగర్ రూరల్ ఎస్సై సందీప్ , సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించి, పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుండి 5,500/- రూపాయల నగదు, ఐదు బైకులను, పేక ముక్కలు స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్సై సందీప్ తెలిపారు.

## వామపక్ష ప్రగతి శీల శక్తులు ఏకం కావాలి

– కమ్యూనిస్టుల వైపు ప్రజల చూపు

– సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



**భీమదేవరపల్లి డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** దేశ స్వతంత్రానికి ముందు బలహీన వర్గాలపై పెత్తనం, వెట్టి చాకిరి, బానిసత్వంతో మగ్గుతున్న రోజుల్లో మార్క్సిజం లెనిన్ సిద్ధాంతాల మీద సమ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా స్థాపించబడిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీపీఐ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో స్థాపించబడి పేద వర్గాల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిందన్నారు. 1925లోనే ఆర్ఎస్ఎస్ పుట్టిందని, ఆ సంఘం దేశంలో ఏనాడూ కూడా స్వతంత్రం కావాలని పోరాటం చేయలేదన్నారు. దేశానికి స్వతంత్రం కావాలని పోరాటాలు చేసి త్యాగాలు చేసి సర్దార్ భగత్ సింగ్, రామ్ దేవ్, సీతా రామరాజు వంటి అనేక మంది త్యాగాల పునాదుల మీద స్వాతంత్రం వచ్చిందన్నారు. తెలంగాణలో 4500 కమ్యూనిస్టులు ప్రాణాలు పోగొట్టుకొని 10 లక్షల ఎకరాలు భూమిని పంచి దున్నేవాడికి భూమి కావాలని కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేసిందన్నారు. సహపంక్తి భోజనాలు, అంటరానితనం నిర్మూలన కొరకు పోరాటాలు చేసి, సమ సమాజ నిర్మాణం కొరకు పోరాటం కమ్యూనిస్టుల సొంతం అన్నారు. ఇప్పటికీ నూరేళ్లు నిండిన అధికారం రాలేదని రకరకాలు మాట్లాడుతున్నారని, ఇప్పటికి కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు ఎండగడుతున్నది కూడా కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. కమ్యూనిస్టు పార్టీ వామపక్షాలు చీలిపోయినందువల్ల ఉద్యమం బలహీన పడిందన్నారు. దారులు వేరైనా అందరి లక్ష్యం ఒకటే సోషలిజం సమ సమాజ నిర్మాణ లక్ష్యమన్నారు. పీపుల్స్ వార్ గ్రూప్, మావోయిస్టు, జనశక్తి అన్న అందరి లక్ష్యం సమ సమాజ నిర్మాణం వర్గ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడమేనన్నారు. కాంగ్రెస్ అయిన, మిగతా లౌకిక పార్టీలైన కలిసి వామపక్ష ప్రగతిశీల శక్తులు ఒక్కటైతే తప్ప బిజెపి ఎన్డీయే ఎండగట్టలేమన్నారు. సిపిఐ ప్రధానంగా మావోయిస్టు, ఇతరులు కానీ ఇతర పార్టీ అందరూ పునరాలోచించుకొని ఒక వేదిక పైకి వస్తే ప్రజలందరూ ఆకర్షితులవుతారని అన్నారు. దేశానికి భవిష్యత్తు కమ్యూనిస్టు పార్టీనే ప్రజలు నమ్ముతున్నారన్నారు. కమ్యూనిస్టు శక్తులందరూ ఐక్యమై ఒకె వేదిక మీదకు రావాలని నూరేళ్ల సందర్భంగా తెగించి ఉద్యమాలు చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీపీఐ జిల్లా సమితి సభ్యులు మంచాల తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్, రమాదేవి తదితరులు ఉన్నారు

## బ్యాంక్ ఆఫ్ ఇండియా సుల్తాన్ బజార్ బ్రాంచ్

# గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** బ్యాంక్ ఆఫ్ ఇండియా సుల్తాన్ బజార్ బ్రాంచ్ ఏర్పాటుచేసి 75 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా తమ 75 వ వార్షికోత్సవము గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను తమ బ్రాంచ్ లో ఘనంగా జరపుకో వడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వినియోగదారులకు సాంక్షన్ లెటర్స్ ను వినియోగదారులకు అందించారు. సందర్భంగా బ్యాంకు ఈ వినియోగదారులను ఆహ్వానించి, వారిని సత్కరించడం జరిగినది మరియు వారి సమక్షంలో కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేయ్యడం జరిగినది. ఈ సంధర్భంగా బ్రాంచ్ మేనేజర్ కె. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ తమ బ్యాంక్ సుల్తాన్ బజార్ శాఖను 1974 లో ఏర్పాటు చేయడం జరిగిందని, శాఖను ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా సంతోషకరమని ఆయన చెప్పారు. వినియోగ దారులకు అవసరమైన అన్ని సేవలను అందించడానికి తమ బ్యాంక్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల సేవలు , వ్యక్తిగతమైన అవసరాలకు అందించే సేవల గురించి మరియు డిపాజిట్ల గురించి వివరించారు. అన్ని రకాల వ్యాపార మరియు గృహ రుణాలు, వాహన రుణాల గురించి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మరియు కస్టమర్స్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం తీరనిలోటు

### నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి, డిసెంబర్ 27(నినాదం):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి,దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ, ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ, ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు.తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి.నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారనీ అన్నారు.ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియా డారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్, నరసింహ రెడ్డి, సంతోష్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## పోలీస్ స్టేషన్‌లకు

# కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెడ్తం

- పోలీస్ వ్యవస్థను అపహాస్యం చేస్తున్న ఏసీపీలు
- సోషల్‌మీడియాలో పనిచేస్తున్న వారిపై కేసులు
- అన్ని వేదికలను ఆశ్రయిస్తం ఎవరిని విడిచిపెట్టం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** పోలీసులు తమ పద్దతి మార్చుకోకపోతే పక్కాగా పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరిం చారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం, మంచిర్యాల ఏసీపీలు దేశంలో అత్యుత్తమైన పోలీస్‌శాఖకే మచ్చ తెచ్చారని, ఒక వార్డు మెంబర్ కాని ఓ కాంగ్రెస్ నాయకుడికి ఇంటికి వెళ్లి శాలువాలు కప్పించుకున్నారని ఆయన అన్నారు. ఒకప్పుడు పోలీస్ అధికారులు వస్తే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మర్యాదపూర్వ కంగా శాలువాలు కప్పే వారని, కానీ ఈనాడు నాయకుడి ఇండ్లలోకి వెళ్లి పోలీసులే శాలువాలు కప్పించుకునే దౌర్భాగ్యంఎక్కడా చూడలేదన్నారు. రామగుండం, మంచిర్యాల ఏసీపీలు పోలీస్ వ్యవస్థను అపహస్యం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరిపేరు చెప్పితే వాళ్లపై కేసులు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పనిచేస్తున్న వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. రామగిరికి చెందిన పూదరి సత్యనారాయణగౌడ్‌పై గత ఆరు మాసాల్లో 9కేసులు నమోదు చేశారని, అందులో 4కేసులు ఒక్కరోజే పెట్టారన్నారు. ఒక్కటే అంశంపై ఒక్క వ్యక్తిపై నాలుగు కేసులు నమోదు చేశారని, అయితే ఒక్క అంశంపై కేసులు పెట్టవద్దనే నిబంధనలు ఉన్నా మంచిర్యాల, రామగుండం ఏసీపీలు బేఖాతరు చేశారన్నారు. దేశంలో గొప్ప రాజ్యాంగం ఉందని, ఆ రాజ్యాంగాన్ని రాహుల్ గాంధీ చేతిలో పట్టుకుని తిరుగుతున్నాడని, అయితే మంథనిలో మాత్రం ప్రజాస్వామ్యం మాత్రం ఖూనీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయని, వాటిని మరిచి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. గతంలో 2010లో ఎలాగైతే పోలీసుకు కాంగ్రెస్ కండువా కప్పామో అదే రీతిలో పోలీస్ స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డుల ఏర్పాటుకు సిద్దం అవుతున్నామన్నారు. చందుపట్ల రణధీర్ అనే వ్యక్తి పూదరి సత్యనారాయణగౌడ్, మల్క రామారావుపై ఫిర్యాదు చేస్తే 420 చీటింగ్ కేసు పెట్టారని, అందులో ఎవరికి సంబంధం లేదన్నారు. అలాగే మరో కేసులో పూదరి సత్యనారాయణగౌడ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని, అసలు అక్కడ ఎస్సీలే లేరని ఆయన వివరించారు. ఇలా భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే ఎవరూ భయపడరని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న పోలీస్ అధికారులకు జీతాలు తాము చెల్లించే పన్నులేనని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి వాళ్లు ఎవరి పేరు చెప్పితే వాళ్లపై కేసులు పెట్టడం మానుకోవాలని, ఇప్పటి వరకు నమోదైన కేసులపై స్పందించలేదని, పోలీసులు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి అక్కడే తేల్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు పోలీసులు నమోదు చేసిన కేసులు, కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి శాలువాలు కప్పించుకోవడంపై డీజీపీకి, సీఎంకు, గవర్నర్‌కు, చీఫ్ జస్టిస్‌కు దరఖాస్తు చేస్తామని, అలాగే అన్ని వేదికలను ఆశ్రయిస్తామని ఎవరిని విడిచిపెట్టమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మన్మోహన్ పాత్రను రిజెక్ట్ చేయాలనుకున్నా : అనుపమ్‌ఖేర్

మన్మోహన్‌సింగ్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు, రాజకీయవేత్తలు సంతాపం వ్యక్తంచేశారు. తాజాగా నటుడు అనుపమ్ ఖేర్ కూడా మన్మోహన్ గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించాడు. ఈ క్రమంలోనే మన్మోహన్‌సింగ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'ను బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాలో మన్మోహన్ పాత్రలో నటించాడు అనుపమ్ ఖేర్. మన్మోహన్ సింగ్ చాలా తెలివైన వ్యక్తి. ఎంతో నిజాయతీపరుడు, గొప్ప నాయకుడు. ఆయనను కలిసే అవకాశం నాకు రెండు సార్లు వచ్చింది. అయితే ఆయన జీవిత ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమాలో నేను మన్మోహన్ పాత్రలో నటించాను. మొదట ఈ సినిమా కోసం చిత్రబృందం నన్ను సంప్రదించినప్పుడు నేను ఒప్పుకోలేదు. నా పర్సనల్ కారణాలతో పాటు రాజకీయ ఒత్తిడులకు తలవంచి ఈ ప్రాజెక్ట్‌ను వదిలేద్దమనుకు న్నాను. కానీ ఒక గొప్ప వ్యక్తి జీవిత చరిత్రలో నటించే అవకాశం అందరికి రాదని ఈ సినిమాను అంగీకరించాను. నేను చేసిన గొప్ప సినిమాల్లో ఇదోకటి.

## సల్మాన్‌ఖాన్ సికిందర్ టీజర్ వాయిదా



బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్‌ను ఇవాళ ఉదయం 11:07 నిమిషాలకు లాంచ్ చేయాల్సి ఉంది.అయితే మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. దేశమంతా సంతాపం ప్రకటిస్తున్న ఈ సమయంలో ఆయన మృతికి సంతాపంగా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను వాయిదా వేస్తున్నాం. టీజర్‌ను రేపు ఇదే (ఉదయం 11:07) సమయానికి లాంచ్ చేస్తామని అధికారిక ఖాతాలో ట్వీట్ చేసింది నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.

## మనం ఏదైనా చేయగలం : సమంత

కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభి మానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హాలీ డేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



నినాదం సినిమా



## వీరమల్లులో పాటపాడిన పవన్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ ఏదైనా అప్‌డేట్ అందిస్తారేమోనని చూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. అంతేకాదు ఈ పాటను పవన్ కల్యాణ్ పాడటం విశేషం. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లో కూడా పవన్ కల్యా ణ్ వాయిస్‌తో పాట ఉండబోతుందట. ఇప్పటికే పవన్ కల్యా ణ్ పాడిన పాటలు సూపర్ హిట్‌గా నిలువడమే కాదు.. బాక్సా ఫీస్ వద్ద సూపర్ హైప్ క్రియేట్ చేశాయి. మరి పీరియాడిక్ డ్రామాకు స్టార్ యాక్టర్ వాయిస్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## మహిళలెవరూ సీఎం సమావేశానికి హాజరుకానవసరం లేదు : పూనమ్‌కౌర్



ఇండస్ట్రీలో ఉన్న సమస్యలపైనే కాకుండా సామాజిక అంశాలపై ఎప్పుటి కపుడు గొంతు వినిపించే నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది పూనమ్ కౌర్. సోషల్ మీడియాలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని తెలిసిందే. ఈ భామ ఎప్పుడు ఏదో ఒక కామెంట్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మహిళలె వరూ సీఎం సమావేశానికి వెళ్లేంత ముఖ్యమేం కాదంటోంది పూనమ్ కౌర్. ఈ మేరకు పూనమ్ కౌర్ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదు. ఎందుకంటే మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు.. అంటూ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించింది పూనమ్ కౌర్. ఈ కామెంట్స్ సినీ ప్రముఖులతో భేటీను ఉద్దేశించి చేసినవేనంటూ పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## రెండు పార్ట్‌లుగా విజయ్ గౌతమ్

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకోచ్చాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741